# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 225 (కాంప్లిమెంటరీ కాపీ) 3-5-2024 పేజీలు : 14

Digital Edition


# బీజేపీ నోరు తెరిస్తే అబద్ధాలే



-రిజర్వేషన్లను కాపాడుకోవాలంటే కాంగ్రెస్‌నే గెలిపించాలి

-పునర్విభజన చట్టంలోని ఏ ప్రాజెక్టునూ కేంద్రం తెలంగాణకు ఇవ్వలేదు

-సింగరేణిని ప్రయివేటీకరిస్తున్నా.. బీఆర్ఎస్ ఏమీ చేయలేకపోయింది

- చేనేత బకాయిలు తప్పకుండా చెల్లిస్తాం..

- గతిలేక ఇప్పుడు ప్రజలు తిరస్కరించిన కొప్పులను నిలబెట్టింది

- కరీంనగర్‌లో అపరమేధావి వినోద్ కుమార్ , అరగుండు సంజరుని ఓడించాలి

- బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందాన్ని గుర్తెరగాలి ధర్మపురి, సిరిసిల్ల, మేడ్చల్ కాంగ్రెస్ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

బీజేపీ నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలే. దాని వాట్సాప్ యూనివర్సిటీలో చెప్పే మాటలన్నీ బూటకమే. ప్రజలను ఏమార్చి మత రాజకీయాలు చేస్తూ మెజార్టీవర్గం ఓట్లు దండుకుంటోంది. మెల్లిగా మనువాదాన్ని రాజ్యాంగం స్థానంలో తీసుకొచ్చే కుట్ర చేస్తోంది..

కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / వెల్గటూర్ / సిరిసిల్ల: వివరాలు 2లో



## పజలతో కలిసి వేదాంత

# మైనింగ్‌ను అడ్డుకున్న రాహుల్

-ప్రజలతో కలిసి వేదాంత మైనింగ్‌ను అడ్డుకున్న రాహుల్

- మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్:

స్థానిక ప్రజలతో కలిసి పోరాడటం ద్వారా తమ నేత రాహుల్ గాంధీ ఒడిషాలో వేదాంత మైనింగ్‌ను మళ్లీ అడ్డుకున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గుర్తు చేశారు. ఒడిషా రాయగఢ లోక్‌సభ పరిధిలో ర్వహించిన బహిరంగ సభలోశుక్రవారం ఆయన పాల్గొని ప్రసంగించారు. మోడీ దేశ సంపదను అంబానీ, ఆదానీ వంటి కొద్ది మంది తన మిత్రులు, క్రోనీ క్యాపిటల్‌కు పంచి పెట్టడాన్ని రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ఈ దేశ సంపద ఈ దేశ వాసులకే చెందాలన్నదే కాంగ్రెస్ విధానమని చెప్పారు. ఇందు కోసమే రాహుల్ దేశవ్యాప్తంగా పాదయాత్ర చేశారన్నారు. వివరాలు 2లో



# వచ్చేది సంకీర్ణమే

- బీజేపీకి 200సీట్లు కూడా డౌటే

-మోడీ ఛోటే భారులు అదానీ, రేవంత్

- సింగరేణిని ముంచేందుకు కుట్రలు

- బీఆర్ఎస్ బలంగా ఉంటేనే కాంగ్రెస్ వాగ్దానాలు నెరవేరుస్తది : రామగుండం బస్సుయాత్రలో మాజీ సీఎం కేసీఆర్

- రామగుండం/ గోదావరిఖని

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వమేనని, బీజేపీ 200 సీట్లు కూడా గెలిచే పరిస్థితి లేదని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. 48 గంటల నిషేధం తర్వాత బీఆర్ఎస్ బస్సు యాత్ర శుక్రవారం రాత్రి పెద్దపల్లి జిల్లా రామగుండంకు చేరుకుంది. వివరాలు 2లో

## బీజేపీ నోరు తెరిస్తే అబద్ధాలే

-మొదటి పేజీ తరువాయి

–రిజర్వేషన్లను కాపాడుకోవాలంటే కాంగ్రెస్‌నే గెలిపించాలి

–పునర్విభజన చట్టంలోని ఏ ప్రాజెక్టునూ కేంద్రం తెలంగాణకు ఇవ్వలేదు

–సింగరేణిని ప్రయివేటీకరిస్తున్నా.. బీఆర్ఎస్ ఏమీ చేయలేకపోయింది

– చేనేత బకాయిలు తప్పకుండా చెల్లిస్తాం..

– గతిలేక ఇప్పుడు ప్రజలు తిరస్కరించిన కొప్పులను నిలబెట్టింది

– కరీంనగర్‌లో అపరమేధావి వినోద్ కుమార్ , అరగుండు సంజరుని ఓడించాలి

– బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందాన్ని గుర్తెరగాలి ధర్మపురి, సిరిసిల్ల, మేడ్చల్ కాంగ్రెస్ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

బీజేపీ నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలే. దాని వాట్సాప్ యూనివర్సిటీలో చెప్పే మాటలన్నీ బూటకమే. ప్రజలను ఏమార్చి మత రాజకీయాలు చేస్తూ మెజార్టీవర్గం ఓట్లు దండుకుంటోంది. మెల్లిగా మనువాదాన్ని రాజ్యాంగం స్థానంలో తీసుకొచ్చే కుట్ర చేస్తోంది.. ఈ పదేండ్లలో ఏనాడూ జనాభా లెక్కలు తీయకుండా, కులగణన చేయకుండా దళిత, గిరిజన, బలహీనవర్గాల రిజర్వేషన్లను ఎత్తేసే కుట్రకు తెరలేపింది. ఇప్పటికే 8 రాష్ట్రాల్లో అడ్డదారుల్లో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ఇప్పుడు కేంద్రంలో 400 సీట్లు కావాలని అడుగుతోంది.. పొరపాటున మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే బలహీనవర్గాల రిజర్వేషన్లన్నీ తొలగిస్తుంది.. ఈ ఎన్నికల్లో పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తించి కాంగ్రెస్‌ను గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ధర్మపురి, కరీంనగర్ లోక్‌సభ పరిధిలోని సిరిసిల్ల, మల్కాజిగిరి పరిధిలోని ఉప్పల్‌లో నిర్వహించిన జనజాతర సభల్లో సీఎం ప్రసంగించారు.

కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / వెల్గటూర్ / సిరిసిల్ల:

దేశాన్ని 60ఏండ్లు పాలించిన కాంగ్రెస్ హయాంలోనే ఎప్పటికప్పుడూ జనాభా లెక్కలు, కులగణన చేస్తూ రిజర్వేషన్లు కల్పిస్తూ వచ్చిందన్నారు. రాజ్యాంగాన్ని అనుసరించి ప్రజలకు సమన్యాయం అందించిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆ ఫలితంగానే నేడు దళిత, గిరిజన, బలహీనవర్గాల వారు విద్య, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణించగ లుగుతున్నారని చెప్పారు. జనాభా దామాషా ప్రకారం బలహీనవర్గాలకూ 25శాతం రిజర్వేష న్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. ఈ రోజు గడ్డం కాకా, వివేక్, లక్ష్మణ్‌కుమార్, సీతక్క ఇలా చెప్పుకుంటూ పోతే వెనుకబడిన తరగతుల నుంచి ఎంతో మంది రాజకీయాల్లో మంత్రుల స్థాయి వరకూ ఎదిగారన్నారు.

కాంగ్రెస్ సిద్ధాంతాలకు పూర్తి విరుద్ధమైన బీజేపీ తమ మనువాదాన్ని తీసుకొచ్చే కుట్ర చేస్తోందన్నారు. అలా 8 రాష్ట్రాల్లో అడ్డదారుల్లోకి అధికారంలోకి కూడా వచ్చిందన్నారు. రాష్ట్రాల్లో రిజర్వేషన్ల రద్దుపై తీర్మానం చేయించి 400సీట్లు వచ్చాక లోక్‌సభలోనూ ఎత్తివేయాలనే కుట్రకు తెరతీసిందన్నారు. దీన్ని రాష్ట్ర ప్రజలంతా గమనించి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజన చట్టంలో ఖమ్మం జిల్లాలో బయ్యారం ఉక్కు కర్మాగారం, రంగారెడ్డి జిల్లాలో ఐటీఐఆర్, వరంగల్ రైల్వేకోచ్, గిరిజన యూనివర్సిటీ, ఐఐటీ, ఐఐఎంలను కాంగ్రెస్ మంజూరు చేసినా.. మోడీ ఏ ఒక్కటీ ఇవ్వలేదన్నారు. గుజరాత్‌కు తప్ప తెలంగాణకు ఇచ్చిందేమీ లేదని, ఆ పార్టీకి తెలంగాణలో ఓట్లు అడిగే అర్హత లేదని అన్నారు.

ఎన్నికల కోడ్ ముగియగానే బకాయిలు చెల్లిస్తాం..

'మొన్నటి వరకు ఉన్న ఉద్దెరోడు రాష్ట్రానికి రూ.40వేల కోట్ల బకాయిలు పెట్టి పోయిండు. సిరిసిల్ల చేనేతలకు రూ.270కోట్లు ఉద్దెర పెట్టాడు. మా ప్రభుత్వం ఇప్పుడు వెంటనే రూ.50కోట్లు చేనేతలకు విడుదల చేస్తుంది. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మిగతా బకాయిలు చెల్లిస్తాం' అని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. మరోవైపు అన్నీ ఉన్నా.. అల్లుని నోట్లో శని అన్నట్టుగా.. ఈ ప్రాంత అల్లుడిగా ఉన్న మాజీ సీఎం కేసీఆర్ పదేండ్లలో రూ.20లక్షలు ఖర్చు చేసి, రూ.7లక్షల కోట్ల అప్పులు చేసి కూడా ఈ ప్రాంత నిర్వాసితులకు చేసిందేమీ లేదన్నారు.

రిజర్వేషన్లపై కేటీఆర్ మాట్లాడరేమీ..

కోనసీమ నుంచి చిత్రసీమ వరకు మాట్లాడే ట్విట్టర్ టిల్లు కేటీఆర్ ఇవ్వాల ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేయాలని బీజేపీ కుట్ర చేస్తుంటే మోడీని ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. కరీంనగర్‌లో అపరమేధావి వినోద్‌కూమార్, అరగుండు బండి సంజరుకి ఓటుతో బుద్ధి చెప్పి కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాలను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. పెద్దపల్లిలో ధర్మపురి ప్రజలు తిరస్కరించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను బీఆర్ఎస్ గతిలేక బరిలో దింపిందన్నారు. ఆయన వ్యవహారం అందిరకీ తెలిసిందేనని, 2014 ఎన్నికల్లో లక్ష్మణ్‌కుమార్ గెలిచినప్పటికీ కలెక్టర్ కాళ్లు పట్టుకుని స్వల్పమెజార్టీ చూపించి గెలిచారని ఆరోపించారు. సింగరేణిని బీజేపీ ప్రయివేటుపరం చేస్తుంటే బీఆర్ఎస్ నేతలు చూస్తూ ఉండిపోయారే తప్ప ఏమీ చేయలేకపోయారని విమర్శించారు. ఎమ్మెల్యేలు అడిగిన ప్రతి అంశానికీ సానుకూలంగా స్పందించిన ఆయన ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 30వేల ఓట్ల మెజార్టీకి తగ్గకుండా గడ్డం వంశీకి 2లక్షల మెజార్టీ ఇవ్వాలని కోరారు. ఈ రెండు సభల్లో కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వివేక్, వినోద్, రాజ్‌ఠాకూర్, విజయ రమణారావు, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, ఆది శ్రీనివాస్, పెద్దపల్లి, కరీంనగర్ అభ్యర్థులు గడ్డం వంశీ, వెలిచాల రాజేందర్‌రావు పాల్గొన్నారు.

ఆలస్యంగా సభలకొచ్చిన సీఎం..

ధర్మపురిలో మధ్యాహ్నం 2గంటలకు, సిరిసిల్లలో సాయంత్రం 4గంటలకు కాంగ్రెస్ జనజాతర జరగాల్సి ఉండగా.. సీఎం రేవంత్‌రెడ్డి ఆ పార్టీ అధినాయకుడు రాహుల్‌గాంధీ నామినేషన్ కోసం రారుబరేలికి వెళ్లారు. అక్కడి నుంచి హుటాహుటిన వచ్చి తొలుత ధర్మపురి సభకు రాత్రి 7గంటలకు చేరుకున్నారు. అక్కడే గంటపాటు సభలో పాల్గొని తిరిగి సిరిసిల్లకు రోడ్డు మార్గంలో బయల్దేరి 9గంటలకు చేరుకున్నారు. ఈ ప్రాంతాల్లో మధ్యాహ్నమే పార్టీ శ్రేణులు జనసమీకరణ చేయగా ముఖ్యమంత్రి రాక కోసం ఎదురుచూశారు. హాజరైన వారిలో చాలామంది ఇండ్లకు వెళ్లిపోయారు.

## వచ్చేది సంకీర్ణమే

-మొదటి పేజీ తరువాయి

– బీజేపీకి 200సీట్లు కూడా డౌటే

–మోడీ ఛోటే భారులు అదానీ, రేవంత్

– సింగరేణిని ముంచేందుకు కుట్రలు

– బీఆర్ఎస్ బలంగా ఉంటేనే కాంగ్రెస్ వాగ్దానాలు నెరవేరుస్తది : రామగుండం బస్సుయాత్రలో మాజీ సీఎం కేసీఆర్

– రామగుండం/ గోదావరిఖని

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వమేనని, బీజేపీ 200 సీట్లు కూడా గెలిచే పరిస్థితి లేదని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. 48 గంటల నిషేధం తర్వాత బీఆర్ఎస్ బస్సు యాత్ర శుక్రవారం రాత్రి పెద్దపల్లి జిల్లా రామగుండంకు చేరుకుంది. వేలాది మంది నాయకులు, కార్యకర్తల ర్యాలీ నడుమ రామగుండం కార్పొరేషన్ కార్యాలయం సమీపంలోని టీ జంక్షన్ నుంచి గోదావరిఖని ప్రధాన చౌరస్తా వరకు ఈ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు ఆర్డర్లు ఇవ్వడం లేదని, గత ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల బిల్లులు చెల్లించడం లేదని, దీంతో కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదనతో ఒక మాట అన్నందుకే ప్రభుత్వం కక్ష్య గట్టి ఈసీకి ఫిర్యాదు చేసి తనపై నిషేధం విధించేలా చేశారన్నారు. ఇదే ప్రధాని, కేంద్ర మంత్రి ఇష్టానురీతిగా మాట్లాడితే ఎన్నికల కమిషన్ ఎలాంటి నిషేధాలు విధించడం లేదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఐదు నెలల కిందటి పరిస్థితులకు ఇప్పుడున్న పరిస్థితులకు చాలా వ్యత్యాసం ఉందని, జిల్లాలో 50వేల ఎకరాలకుపైగా పంట ఎండిపోయిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో సాగునీరు అందక పంట ఎండిపోయిన దాఖాలాలు లేవని, కరెంట్ కోతలు లేవని తెలిపారు. ఇప్పుడు తెలంగాణలో పాత పరిస్థితులే ఎదురవుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న బస్సు ఫ్రీని సమర్థిస్తున్నామని, తమకు ఈ విషయంలో ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ దీనివల్ల ఎంతో మంది ఆటో కార్మికులు కుటుంబం గడవక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఉందన్నారు. ఆటో కార్మికులకు ప్రభుత్వం న్యాయం చేసేలా ఉద్యమించాలని, దానికి అండగా తాము అండగా ఉంటామన్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో అడ్డగోలుగా హామీలు ఇచ్చి అమలు చేయడంలేదన్నారు. సింగరేణిని నిండా ముంచిందే కాంగ్రెస్ అని, గతంలో వారసత్వ ఉద్యోగాలను తిరిగి కారుణ్య నియామకాల కింద అమలు చేయించి, 19వేల మంది పిల్లలకు ఉద్యోగాలు కల్పించామని, సింగరేణి పేరిట మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయించామని తెలిపారు. ఇప్పుడు నరేంద్ర మోడీ, రేవంత్ రెడ్డి కలిసి సింగరేణిని ప్రయివేటీకరణ చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని, కార్మికులు జాగ్రత్తగా ఉండాలన్నారు. సింగరేణి ప్రయివేటీకరణను అడ్డుకోవాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులు ఎంపీలుగా గెలవాలని, ఆ బాధ్యత ప్రజలపైనే ఉందని, ఈ సారి బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికుడిగా పని చేసిన, కార్మిక కష్ట సుఖాలు తెలిసిన కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, జెడ్పీ చైర్మెన్ పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, బాల్క సుమన్, దాసరి మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, టీబీజీకేఎస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేసే కుట్ర



- కులం,మతం పేరుతో బీజేపీ రాజకీయాలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
-సీతాఫల్ మండి, అడ్డగుట్ట డివిజన్‌ల్లో రోడ్డు షో

-ఓయూ

"హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తోంది. కుల, మతాల పేరుతో రాజకీయాలు చేస్తున్నది. ప్రధాని మోడీ పేదోళ్లకు నిత్యావసర వస్తువుల ధరలు పెంచి అదానీ, అంబానీలకు రూ.14 వేల కోట్ల రుణమాఫీ చేసిండు" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్‌కు మద్దతుగా శుక్రవారం అడ్డగుట్ట, సీతాఫల్‌మండి డివిజన్‌లలో రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 2014లో బడే భారు మోడీ మస్త్ కథలు చెప్పిండన్నారు. ప్రతి ఒక్కరి అకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తామని, ప్రతి ఒక్కరికీ ఇల్లు , రైతుల ఆదాయం డబుల్ అని పెద్ద పెద్ద బిల్డప్‌లు ఇచ్చిండన్నారు. ఇప్పుడు నల్లధనం ఏదయ్యా మోడీ అంటే తెల్లమొఖం వేసిండని విమర్శించారు. కిషన్‌రెడ్డి కేంద్రమంత్రై ఐదేండ్లయిందని.. ఆయన చేసిందల్లా కుర్ కురే ప్యాకెట్లు పంచుడేనని అన్నారు. హైదరాబాద్‌లో వరదలు వస్తే రూపాయి ఇయ్యలే, మెట్రోకు పైసా ఇయ్యలే కానీ గుజరాత్‌లో వరదలు వస్తే మాత్రం మోడీ ప్రత్యేక విమానం వేసుకొని పోయి రూ. వెయ్యి కోట్లు ఇచ్చిండని గుర్తు చేశారు. సికింద్రాబాద్‌కు కిషన్‌రెడ్డి ఏం చేసిండో చెప్పి ఓట్లు అడగాలన్నారు. పెట్రోల్, డీజిల్ మీద రాష్ట్రాలకు వాటా ఇవ్వకుండా రూ.30 లక్షల కోట్లు వసూలు చేశారని, ఈ పైసలతో జాతీయ రహదారులు కట్టామంటున్నారని, మరి టోల్ ఎందుకు వసూల్ చేస్తున్నారని ప్రశ్నించారు. రూ.30 లక్షల కోట్లలో రూ.14 లక్షల కోట్లు అదానీ, అంబానీలకు రుణమాఫీ చేశారని తెలిపారు.

## ప్రజలతో కలిసి వేదాంత మైనింగ్‌ను అడ్డుకున్న రాహుల్

ప్రజలతో కలిసి వేదాంత మైనింగ్‌ను అడ్డుకున్న రాహుల్%–% మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్:

స్థానిక ప్రజలతో కలిసి పోరాడటం ద్వారా తమ నేత రాహుల్ గాంధీ ఒడిషాలో వేదాంత మైనింగ్‌ను మళ్లీ అడ్డుకున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గుర్తు చేశారు. ఒడిషా రాయగఢ లోక్‌సభ పరిధిలో ర్వహించిన బహిరంగ సభలోశుక్రవారం ఆయన పాల్గొని ప్రసంగించారు. మోడీ దేశ సంపదను అంబానీ, ఆదానీ వంటి కొద్ది మంది తన మిత్రులు, క్రోనీ క్యాపిటల్‌కు పంచి పెట్టడాన్ని రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ఈ దేశ సంపద ఈ దేశ వాసులకే చెందాలన్నదే కాంగ్రెస్ విధానమని చెప్పారు. ఇందు కోసమే రాహుల్ దేశవ్యాప్తంగా పాదయాత్ర చేశారన్నారు.

1980లో ఇందిరాగాంధీ ప్రభుత్వ రంగ సంస్థలను జాతీయం చేస్తే దానికి కొనసాగింపుగా వేదాంతను అడ్డుకుని రాహుల్ గాంధీ ఆచరణలో చూపించారని తెలిపారు. వనరుల దోపిడీని అడ్డుకునేందుకు కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న వీ.ఎస్.సప్తగిరిని గెలిపించాలని ఆయన కోరారు. ఇండియా కూటమిని గెలిపించి దేశ సంపదను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని హెచ్చరించారు. బీజేపీ, బీజేడీ పార్టీల కలయిక దశాబ్దాలుగా ప్రజలకు నష్టం చేకూరుస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు నెలకు 2000, ఎస్సీ, ఎస్టీ మహిళలకు మరో వెయ్యి రూపాయలు జోడించి రూ.3 వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ప్రతినెలా రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ప్రతి క్వింటాల్ ధాన్యానికి రూ.3 వేల మద్ధతు ధర అందేలా కృషి చేస్తామన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం శరవేగంగా అమలు చేస్తున్నదని తెలిపారు. . సభలో ఏఐసీసీ నాయకులు భక్త చరణ్ దాస్, ఆర్.సి కుంతియా, మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు

# వెనుకబాటు ఆధారంగా రిజర్వేషన్లుండాలి

– బీజేపీకి అవకాశం ఇవ్వొద్దు

– భువనగిరిలో జహంగీర్‌ను గెలిపిస్తే ప్రజల గొంతుకవుతాడు : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు

చౌటుప్పల్:

మోడీ ప్రచార పర్యటనల్లో మోసపూరితమైన మాటలు చెబుతున్నారని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు అన్నారు. శు క్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీజేపీకి ప్రజలు అవకాశం ఇవ్వొద్దని కోరారు. ఈ ప్రాంతంలో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటాలు చేసింది కమ్యూనిస్టులేనని గుర్తు చేశారు.

దేశవ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేకంగా తమ ప్రచారం ప్రజల్లో అవసరమైన చైతన్యాన్ని పెంచుతుందన్నారు. సీపీఐ(ఎం) పోటీలో లేకుంటే బీజేపీ వ్యతిరేక క్యాంపెయిన్‌కు గొంతు లేకుండా పోతుందన్నారు. బీజేపీని ఓడించడమే తమ లక్ష్యమన్నారు. పోరాట చరిత్ర ఉండి లౌకిక శక్తులు బలంగా ఉన్న రాష్ట్రంలో బీజేపీని అడ్డుకుంటామన్నారు. దేశంలో బీజేపీ పీడను వదిలించుకోవాలని, అప్పుడే ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు. మత ప్రాతిపదికన కాకుండా వెనుకబాటుతనం ఆధారంగా అన్ని మతాల్లోని వారికి రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. దీనిని బీజేపీ వక్రీకరించి ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తున్నట్టు మాయమాటలు చెబుతోందన్నారు. మతాల మధ్య మోడీ విభజన సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పోతాయన్న భయాందోళన సృష్టించి ఓట్లు పొందాలని చూస్తున్నారని విమర్శించారు. బీజేపీ సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా పనిచేస్తోందన్నారు. మోడీ ఇప్పటి వరకు బీసీ కులగణన చేపట్టలేదన్నారు. బీజేపీ రిజర్వేషన్లకు వ్యతిరేకమన్నారు. బడుగు, బలహీనవర్గాలు చైతన్యమై బీజేపీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

రైతులకు గిట్టుబాటు ధర కావాలన్నా, కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరగాలన్నా పార్లమెంట్‌లో సీపీఐ(ఎం) సభ్యులు ఉండాలని చెప్పారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం, విద్యా చట్టం, సమాచార హక్కు చట్టంతోపాటు అనేక చట్టాలు సీపీఐ(ఎం) పోరాటాల ఫలితంగానే వచ్చాయని గుర్తు చేశారు. భువనగిరిలో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ. జహంగీర్‌ను గెలిపిస్తే.. పార్లమెంట్‌లో ప్రజల గొంతుకగా పాలకులను నిలదీసి మన హక్కులను సాధించుకోవచ్చని అన్నారు.

ఈ ప్రాంతానిది పోరాటాల చరిత్ర : చెరుపల్లి

ఈ ప్రాంతం పోరాటాల చరిత్ర కలిగి ఉందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాలుండగా భువనగిరిలో సీపీఐ(ఎం) పోటీ చేస్తోందన్నారు. భువనగిరి పార్లమెంట్‌లోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చాలాసార్లు కమ్యూనిస్టులు గెలిచిన చరిత్ర ఉందన్నారు. కమ్యూనిస్టులకు పట్టు కలిగిన ప్రాంతమన్నారు. వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి పేదలకు భూ పంపిణీ చేసిన చరిత్ర కమ్యూనిస్టులదేనన్నారు. నైజాం రాచరిక పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు చేసింది కమ్యూనిస్టులేనన్నారు. ఎర్రజెండా లేని గ్రామాలు లేవని, ఎర్రజెండా తెలియని ప్రజలు లేరని అన్నారు. భువనగిరిలో పోటీచేసే అవకాశవాద పార్టీల అభ్యర్థులు ముగ్గురూ డబ్బు సంచులు తీసుకొని వస్తున్నారే తప్ప ప్రజలకు సేవ చేసే వారు కాదన్నారు. జహంగీర్‌కు ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందన్నారు. నిజాయితీగా పనిచేసే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, నాయకులు గంగదేవి సైదులు, బూర్గు కష్ణారెడ్డి, ఎండీ.పాషా, గడ్డం వెంకటేశం, నందిపాటి మనోహర్, కీసరి నర్సిరెడ్డి పాల్గొన్నారు.



# బీజేపీ ని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి

**-విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకై ఏఐవైఎఫ్ నిరంతరం పోరు**

**భువనగిరి మే 3 ప్రజా గొంతుక వలిగొండ**

వలిగొండ మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్.. జెండా ఆవిష్కరించారు.

దేశ ప్రజల మధ్య విచ్ఛిన్నకర వైషమ్యాలను సృష్టిస్తూ మరల అధికారంలోకి రావడానికి నీచ కుయుక్తులు పన్నుతున్న బీజేపీ ని త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ఓడించాలని...విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకై ఏఐవైఎఫ్ నిరంతరం పోరు సల్పిస్తుందని అఖిల భారత యువజన సమాఖ్య

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్

ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో యువకులను

దేశ స్వాతంత్రోద్యమంలో యువకులను సమీకరించి వీరోచితమైన పోరాటం చేసిన ఏకైక యువజన సంఘం %ూాఃఖీ%. నేటికీ అనేకమైన ఉద్యమాలు చేస్తూ,విద్య, వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం, పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, సమగ్ర యువజన విధానం కోసం, ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్ట్ ను రూపొందించి, అమలు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని, దేశ వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని ఏ ఐ వై ఎఫ్ పోరాటాలు చేస్తుందన్నారు. సామాజిక, న్యాయం, లౌకిక వాదన పరిరక్షణ, శాస్త్రీయ సోషలిజం, తీవ్రవాదానికి వ్యతిరేకంగా శాంతి స్థాపన కోసం, అశ్లీల సాహిత్యం, అశ్లీల సినిమాల నిషేధం కోసం, దేశాన్ని చీల్చడానికి కుట్రలు చేసే విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా, దేశ ఐక్యత, సమైక్యత కోసం %ూాఃఖీ% కృషిచేస్తున్నదన్నారు.

అదే విధంగా నేడు దేశ వనరులను యథేచ్ఛగా కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్న మోడీ విధానాలకు వ్యతిరేకంగా దేశ యువత ఉద్యమించాలని, ఈ ఎన్నికలు అవినీతికి, అభివృద్ధి కి మధ్య జరుగుతున్న ఎన్నికలుగా యువత పరిగణించాలని వారు అన్నారు. ప్రజల మధ్య విభేదాలు, మత ఛాందస విధానాలకు వ్యతిరేకిస్తూ యువత ఆలోచనలు మారాలని, రాజకీయాలంటే కార్పొరేట్ శక్తుల ధన ప్రభావం కాదని... ప్రజా సేవకు పాటుపడే నేటి



యువత అని చాటి చెప్పే విధంగా యువజనులు ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు.

సీపీఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్ కు ఏఐవైఎఫ్ మండల సమితి సంతాపంసీపీఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్ మరణం, దేశంలో వామపక్షాలకు తీరని లోటని. స్వాతంత్ర్యానంతర భారతదేశ చరిత్రలో ఫైర్ బ్రాండ్ విద్యార్థి నాయకుల్లో కామ్రేడ్ అతుల్ ఒకరని, ఏ ఐ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం లో జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారని గుర్తు చేశారు.

స్వామినాథన్ కమిషన్ సభ్యుడు కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్ ఏకైక రైతు నాయకుడని, స్వామినాథన్ కమిషన్ నివేదికను రూపొందించడంలో ఆయన పాత్ర ఆధునిక భారతీయ వ్యవసాయ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయమన్నారు. ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారని.కార్యక్రమంలో మారోజు నరసిమాచారి, లింగస్వామి, ఎంగోజు ప్రశాంత్, అంజయ్య,మనీష్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన బీఎస్పీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏకుల రాజారావు.



**ప్రజా గొంతుక ప్రతినిధి /డిండి:**

గొల్లపల్లి గ్రామానికి చెందిన నీరు పేద కుటుంబం మంద లక్ష్మయ్య ఆకాల మరణం చందడంతో ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఏకుల రాజారావు చితికెల పడి చిన్న భిన్నమై అప్పుల పాలైన మంద లక్ష్మయ్య కుటుంబానికి పెద్దదిక్కుగా నిలిచి ఇద్దరి కుమారులకు హార్దిక భరోసా కల్పించిన బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ యెకుల రాజారావు గొప్ప మనసుకు గ్రామస్తులు పార్టీ నేతలు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా కార్యదర్శి కొండ లలిత, నియోజకవర్గ అధ్యక్షులు ధర్మతేజ, నియోజకవర్గ మహిళా కన్వీనర్ సహని, నియోజకవర్గ ఇంచార్జి కామేపల్లి సైదులు, మీడియా అండ్ కమ్యూనికేషన్ ఇంచార్జ్ వింజమూరి శేఖర్, మల్లేపల్లి మండల అధ్యక్షులు కూర శ్రీకాంత్ పార్టీ నేతలు మురళీ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండలో ఇంటింటి ప్రచారం కాంగ్రెస్ పార్టీ

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో బలరాం నాయక్ గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం చేపట్టిన కాంగ్రెస్ నాయకులు

మండల కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే గ్రామీణ ఉపాధి హామీ కూలిలకు రోజుకు 400 రూపాయల కూలి టి పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, ని గెలిపించాలని కోరుతూ నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో నెక్కొండ పట్టణ కేంద్రంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ,బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఇంటింటి ప్రచారాన్ని ,టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ప్రారంభించారు అనంతరం ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అన్ని రకాల మీకు అండగా ఉంటుందని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో కి వచ్చినప్పుడే ప్రజల ఇబ్బందులు తొలగిపోతాయని ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలు వస్తాయని, ప్రతి ఒక్కరు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు

టిఆర్ఎస్, బిజెపి రెండు పార్టీలు కుమ్మక్కై దేశాన్ని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రభుత్వ సొమ్మును దోచుకున్నాయని , మొన్న జరిగిన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అవినీతి బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు

కాంగ్రెస్ పార్టీతోనే ఈ దేశానికి మంచి జరుగుతుందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలంటే, యువత కు ఉద్యోగ అవకాశాలు రావాలంటే కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి రాహుల్ గాంధీని ఈ దేశానికి ప్రధాన మంత్రిని చేయాలని అన్నారు

ఈ కార్యక్రమం లో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,



జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కొల్లి సుబ్బారెడ్డి, ఈదునూరి సాయి కృష్ణ, చల్ల పాపిరెడ్డి, చిదురాల సత్యనారాయణ, ఎండి అన్వర్, రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెర బోయిన రమేష్, కొత్తకొండ గణేష్,కక్కేర్ల నాగయ్య,ఈదునూరి ప్రభాకర్, రావుల నరసింహారెడ్డి, వడ్డే సూర్యనారాయణ, రామారపు రాము, దుర్గాల అశోక్, ముద్రబోయిన శ్రీకాంత్, పెండ్యాల రాజశేఖర్, వడ్డే సంతోష్,దేవనబోయిన వీరస్వామి,వినయ్, బెజ్జంకి శ్రీనివాస్, కోలకనూరి శంకర్, తాళ్లపెల్లి భాస్కర్, తాళ్లూరి తిరుపతి, వనం ఏకాంతం, ఎండి హమీద్, పోట్లపెల్లి వీరస్వామి, మోతే రమేష్ తదితరులు పాల్గొన్నారు

## బీజేపీకి, బిఆర్ఎస్ కు ఓటు వేస్తే నీటిలో వేసినట్లే





**కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొహమ్మద్ ఇబ్రహీం**

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

బీజేపీ, బిఆర్ఎస్ కు ఓటు వేస్తే నీటిలో వేసినట్లే నని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం నిర్దవెల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి చల్ల వంశీచంద్ రెడ్డికు మద్దతుగా విస్తృత స్థాయి లో ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజేపీ, బిఆర్ఎస్ రెండు ఒకటేనని వీరికి ఓటేస్తే బురదలో వేసినట్టే నని అన్నారు. మంచి హృదయం, నిస్వార్థుడు, అయినా వంశీచంద్ రెడ్డి కె మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో గల మస్జీద్ లలో ప్రచారం చేశారు.

## బస్ షెల్టర్ ను ప్రారంభించిన మాజీ సర్పంచ్ భూక్యా రమేష్



**ప్రజా గొంతుక ప్రతినిధి: శాయంపేట 03/05/24**

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని సూర్య నాయక్ తండ గ్రామంలో కీర్తిశేషులు గుగులోతు నరహన్ జ్ఞాపకార్థం నిర్మించిన బస్ షెల్టర్ ను సూర్య నాయక్ తండ మాజీ సర్పంచ్ భూక్యా రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గుగులోత్ శంకర్ తండ్రి అయిన నరహాన్ జ్ఞాపకార్థం కోసం సూర్య నాయక్ తండలో బస్ షెల్టర్ నిర్మించడం జరిగిందని అన్నారు.ఉన్న ఊరికి ఏదో ఒకటి చేయాలని గొప్ప ఆలోచనలతో మరియు తండ్రి మీద ప్రేమతో బస్సు షెల్టర్ నిర్మాణం చేసి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.బస్ షెల్టర్ నిర్మాణం కోసం 92,000 రూపాయలు అయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి,లింగు నాయక్,రాజు,అజ్మీరా దూదా, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లావుడ్య రవీందర్ పాల్గొన్నారు.

## బీజేపీతోనే దేశ అభివృద్ధి సాధ్యం





**ధర్మం నిలవాలన్న.. దేశం గెలవాలన్న**

**బిజెపినే రావాలి.. మోడీయే ప్రధాని కావాలి**

**మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మాసయ్య**

**ప్రజాగొంతుక,చౌడాపూర్:**

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం కిష్టంపల్లి అనుబంధ తంగెడ్ పల్లి గ్రామంలో శుక్రవారం రోజున మండల కిషన్ మోర్చా అధ్యక్షులు మాసయ్య ఆధ్వర్యంలో బిజెపి పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి కిషన్ మోర్చా అధ్యక్షులు మాసయ్య వివరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఉచితంగా బియ్యం,ఉపాధి హామీ కూలీలకు రోజువారి కూలీ 300/- రూపాయలు,ఉచిత సిలిండర్ లు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను నరేంద్ర మోడీ ప్రజలకు చేరవేసినారని అన్నారు.మన భారతదేశంలో మన హిందూ ధర్మాన్ని మన సనాతన ధర్మం పట్ల అవహేళన చేసి చులకనగా మాట్లాడిన నాయకులను తరిమికొట్టే ఒకే ఒక ఆయుధం మన ఓటు.ఈ ఆయుధం దయచేసి మన ధర్మాన్ని మన మోడీని కాపాడుకొని మన ఓటు అనే ఆయుధం తోటి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మన దేశ ప్రధానిగా నరేంద్ర మోడీని,చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరడమైనది.ఈ కార్యక్రమంలో మహిళలు యువకులు పాల్గొన్నారు.

## నీతి నిజాయితీకే పట్టం కట్టండి





బీజేపీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు భూపాల చారి

ఈనెల13వ తేదీన జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నీతి నిజాయితీ కి మారుపేరైన బీజేపీ నే గెలిపించాలని

బీజేపీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాల చారి లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు కందూరి మనోహర్ రెడ్డి, %ంఎ% మోర్చా జిల్లా నాయకులు చెనగళ్ల కృష్ణయ్య అన్నారు. ఉపాధిహామీ పనులు నిర్వహిస్తున్న వారితో మాట్లాడుతూ... మహబూబ్ నగర్ లోకసభ అభ్యర్థి గా నరేంద్రమోదీ ఆశీస్సులతో బరిలో నిలిచిన పాలమూరు ముద్దుబిడ్డ డీకే అరుణమ్మని ఆశీర్వదించి కమలంపువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా మోదీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారికి వివరించారు.

ఈ కార్యక్రమంలో శ్రీశైలం, భీంరాజ్, రామకృష్ణారెడ్డి, వెంకటేష్, నర్సింహులు, శివ,అంతయ్య,రామచంద్రయ్య,, రఘు,సాయి,ప్రభాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, హనుమయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మీ బిడ్డను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపించండి

**సిపిఐఎం అభ్యర్థి ఎండి జహంగీర్**

**ప్రజలకు విజ్ఞప్తి**

**భువనగిరి మే 3 ప్రజా గొంతుక ప్రతినిధి**



:మీ బిడ్డను ఆశీర్వదించి పార్లమెంటు పంపించాలని సిపిఐఎం అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు శుక్రవారం మండలంలోని గోపరాజు పల్లి గ్రామంలో ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ఒక్క అవకాశం ఇవ్వండి ఆశీర్వదించండి మీ కోసం పని చేస్తాను పేదవాడిని మీ బిడ్డను అంటూ ప్రజలను వేడుకున్నారు ప్రజలు ఆశీర్వదిస్తున్నామని చెప్పడంతో సంతోషించారు గోపరాజుపల్లి లో తాను చిన్నప్పటి నుంచి కలిసి తిరిగిన జ్ఞాపకాలను ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య.మండల కార్యదర్శి సిరిపంగి స్వామి. మద్దెల రాజయ్య గాజుల ఆంజనేయులు గ్రామ కార్యదర్శి.ఎనుగుల నరసింహ. గాజుల వెంకటేశం గాజుల మల్లయ్య సంజీవ రాజయ్య లక్ష్మమ్మ పద్మ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన బీఎస్పీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏకుల రాజారావు.



ప్రజా గొంతుక ప్రతినిధి /డిండి:

గొల్లపల్లి గ్రామానికి చెందిన నీరు పేద కుటుంబం మంద లక్ష్మయ్య ఆకాల మరణం చందడంతో ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఏకుల రాజారావు చితికెల పడి చిన్న భిన్నమై అప్పుల పాలైన మంద లక్ష్మయ్య కుటుంబానికి పెద్దదిక్కుగా నిలిచి ఇద్దరి కుమారులకు హార్దిక భరోసా కల్పించిన బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ యెకుల రాజారావు గొప్ప మనసుకు గ్రామస్తులు పార్టీ నేతలు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా కార్యదర్శి కొండ లలిత, నియోజకవర్గ అధ్యక్షులు ధర్మతేజ, నియోజకవర్గ మహిళా కన్వీనర్ సహని, నియోజకవర్గ ఇంచార్జి కామేపల్లి సైదులు, మీడియా అండ్ కమ్యూనికేషన్ ఇంచార్జ్ వింజమూరి శేఖర్, మల్లేపల్లి మండల అధ్యక్షులు కూర శ్రీకాంత్ పార్టీ నేతలు మురళీ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## చామల గెలుపు కోసం ఇంటింటా ప్రచారం ...



పోచన్నపేటలో ఇంటింటా ప్రచారం చేపట్టిన కాంగ్రెస్ నాయకులు ...

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని పోచన్నపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని లక్ష్యంతో గ్రామ శాఖ కమిటీ సమక్షంలో ఇంటింటా ప్రచారం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకిరెడ్డి శ్రీధర్ , మేకల ఉపేందర్ రెడ్డి, కోక్కలకొండ బాబు, బాలరాజు , లింగం, తీగల అశోక్, గద్ద సత్యనారాయణ, నర్సింగ ఎల్లేష్ , చోప్పరి కొమురయ్య , పలువురు పాల్గొన్నారు...

## 40 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వండి
## పీఆర్సీ కమిషన్‌కు టీజీవో ప్రతిపాదనలు



హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగులకు కనీస వేతనం రూ.32 వేలు చెల్లించాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల (టీజీవో) కేంద్ర సంఘం కోరింది. 40 శాతం ఫిట్‌మెంట్‌ను గతేడాది జులై ఒకటి నుంచి ఇవ్వాలని సూచించింది. ఈ మేరకు పీఆర్సీ కమిటీ చైర్మెన్ శివశంకర్‌ను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎ సత్యనారాయణ నేతృత్వంలో శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి ప్రతిపాదనలను సమర్పించారు. గరిష్ట వేతనం రూ.2,95,460 నిర్ణయించాలని సూచించారు. హెచ్ఆర్ఏ జీహెచ్ఎంసీలో 28 శాతం, జిల్లా కేంద్రాల్లో 20 శాతం, మండలాలు, మున్సిపాల్టీల్లో 17 శాతం, ఇతర ప్రాంతాల్లో 15 శాతం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీవో అసోసియేట్ అధ్యక్షులు బి శ్యామ్, ఉపాధ్యక్షులు ఎ జగన్‌మోహన్‌రావు, కోశాధికారి ఎం ఉపేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎ పరమేశ్వర్‌రెడ్డి, మహిళా ప్రతినిధి జి దీపారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం రామకృష్ణగౌడ్, కార్యనిర్వాహక సభ్యులు పి యాదగిరి, సలహాదారులు టి రవీందర్‌రావు, జి పురుషోత్తంరెడ్డి, వి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి భారీ షాక్.......

బీజేపీ నేత డాక్టర్ మద్దెల సంతోష్ ముదిరాజ్ కాంగ్రెస్ లో చేరిక
బీజేపీకి రాజీనామా ౹ కాంగ్రేస్ కు ఘర్ వాపసి.

ప్రజా గొంతుక ప్రతినిధి/ జనగామ

బీజేపీ ని వీడి కాంగ్రెస్ లోచేరిన యువనేత జనగామ బీజేపీ కి ఎన్నికల వేళ ఎదురు దెబ్బ తగిలింది జిల్లా లో బలమైన సామాజిక వర్గంమైనా ముదిరాజ్ బీసీ నాయకుడు మరియు ఉద్యమకారుడైన డాక్టర్. సంతోష్ ముదిరాజ్ టీపీసీసీ అధ్యక్షులు సీఎం రేవంత్ సమక్షం లో గర్ వాపసి పిలుపు తో కాంగ్రెస్ లో చేరినారు. 2009 ఉస్మానియా విద్యార్థి జాక్ వ్యవస్థాపక సభ్యులుగా ఉన్నారు, శక్తి అప్ సభ్యతల విజయవంతం లో ముఖ్య పాత్ర పోసించారు, 2014, 2018 ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీ జనగామ ఎమ్మెల్యే ,బోనగిరి ఎంపీ అభ్యర్దుల గెలుపు కోసం ఎన్నికలో కృషి చేసారు,జనగామ మండలం లో 2019 సర్పంచ్ ఎంపీటీసీ, కో-ఆప్రేట్ బ్యాంకు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకుల గెలుపులో కీలక పాత్ర పోషించారు. 2021 లో రాష్టంలో నెలకొన్న కేసీఆర్ వెతిరేక పరిస్థితి లో పార్టీ వదిలి కేసీఆర్ ప్రభుత్వ ప్రజా వెతిరేక విధానాల పై అనేక ఉద్యమాలు చేసి హుజూరాబాద్ ఉపఎన్నికలో కేసీఆర్ పై ఈటల రాజేందర్ గారి గెలుపు లో కీలక పాత్ర పోషించారు,2022 మునుగోడు ఎన్నికలలో రాజగోపాల్ రెడ్డి కోసం ముఖ్య పాత్ర పోషించారు, 2023 నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఓయూ జాక్ కన్వీనర్ గా బిజెపి పార్టీలో ఉండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ ముదిరాజ్ శ్రేణులను చైతన్యం చేసి బిఆర్ఎస్ ప్రభుత్వం దించటం లో విజయం సాధించారు, ఇప్పుడు దేశంలో బీజేపీ కులగణను వెతిరేకిస్తూ, భవిష్యత్ లో రిజర్వేషన్ల ను తొలగిస్తాం అని మాట్లాడుతుంది, భారత ప్రజల సంక్షేమం మరిచి కార్పొరేట్ శక్తులకు దేశ సంపద దోసి పెడుతున్నందుకు మరియు కొత్త వారిని పార్టీ లో ద్రోహులు చూస్తున్న విధానానికి వెతిరేకంగా రాజీనామా చేసి, సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రజా సంక్షేమ విధానాలనై పేదలకు ఉచిత బస్ సౌకర్యం, ఉచిత కరెంటు,



500 లాకే గ్యాస్, ముదిరాజ్ ల అన్ని సమస్యలను ప్రభుత్వం పరిషరిస్తాం మరియు మంత్రి పదవి కేటాయిస్తాం హామీవ్వటం తో తిరిగి కాంగ్రేస్ పార్టీలో ఆదివారం చేరినారు, అంతకు ముందు రాష్ట్ర కాంగ్రేస్ వ్యవరాల ఇంచార్జ్ దీపదాస్ మున్షి ని, బోనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని, జిల్లా మంత్రి కొండ సురేఖ ని, జిల్లా అధ్యకులు కొమ్మూరి ప్రతప్ రెడ్డి ని,మెదక్ పార్లమెంట్ కాంగ్రేస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు,

పార్లమెంట్ ఎన్నికలలో బీసీ లను ముదిరాజులను చైతన్యం చేసి కాంగ్రేస్ పార్టీ బోనగిరి మెదక్ తో పాటు 14 ఎంపీ సీట్లను గొలుసుకోవటానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# ప్రజల్లో ధైర్యం నింపేందుకు పోలీస్ ల ఫ్లాగ్ మార్చ్





ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ ఏర్పాటు చేసినట్లు సీఐ సాయి రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు డీసీపీ ఏసీపీల సూచనల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ప్రధాన చౌరస్తా, గోపాల్ నగర్ గ్రామం వరకు పోలీస్ ఫ్లాగ్ మార్చ్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సమస్యాత్మ క గ్రామాలైన వారందరిపై పోలీసుల నిఘా ఉంటుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన చర్యలు చేపట్టుట జరుగుతుందన్నారు. ఇందుకు స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలు ఫ్లాగ్ అందుబాటులో ఉంటుందని, హెచ్చరించడానికి ర్యాలీ చేపట్టడం జరిగింద న్నారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా విని యోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు. స్థానిక పోలీసులతో పాటు కేంద్ర సాయుధ బలగాల పోలీసులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు కంకల సతీష్ కుమార్, తరిగొప్పుల ఎస్ఐ శ్వేత, కేంద్ర బలగాల వైసీహెచ్ కే రావు, ఎస్సై బాబురావు, తోపాటుగా కేంద్ర బలగాలు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.





# ఘనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు





ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో బచ్చన్నపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రిజిస్ట్రేషన్ నెంబర్ 272/2023, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ జర్నలిస్టులు మేకల శ్రీనివాస్ రెడ్డి ,రెడ్డబోయిన హరి, చింతల రాజిరెడ్డి, చింతల మధు కృష్ణ, అల్వాల రాజు తదితరులు పాల్గొనగా ఐవిఎఫ్ జిల్లా యూత్ అధ్యక్షుడు జిల్లా సందీప్ ,ఓబీసీ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, మాజీ సాహస సర్పంచ్ గిద్దల రమేష్, పాల్గొని శాలువలతో సత్కరించి కేకులు కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ఉండే జర్నలిస్టులో ఒక్కరైనా జంగిలి సాయిబాబాకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో, షబ్బీర్ ,జంగిటి సిద్ధులు, నరేందర్, యాకం, శ్రీను, కర్రె నరేష్, అఖిల్,నాగరాజు, లక్ష్మీనారాయణ, నరేష్ నరసింహ చారి, భాస్కర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు,



# ప్రచార హోరు కారు జోరు

**ప్రచారంలో దూసుకుపోతున్న కారు..**

**6గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం**

**ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం**

**ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:**

ఇంటింటి ప్రచారంలో కారు జోరు కొనసాగుతుంది. రాష్ట్ర ప్రజలు సైతం కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. 23,24,25వ వార్డులలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, కౌన్సిలర్లతో, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ ఏంపి అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలనీ ఓటర్లను కోరారు. బిజెపి, కాంగ్రెస్ మాయమాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు.6 గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఉచిత బస్సు తప్ప మరి ఏ ఒక్క హామీలు నెరవేర్చలేదన్నారు. బిఆర్ఎస్ పాలనలో సుభిక్షంగా ఉన్న రాష్ట్రం కాంగ్రెస్ అధికారంలోకీ వచ్చిన వెంటనే కరువు తండావిస్తుండన్నారు. దీనితో రాష్ట్ర ప్రజలు, రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. బిఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలను గడపగడపకు వివరించాల్సిన భాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అలోనిపల్లి శ్రీనివాస్ గౌడ్,సలేంద్రం రాజేశ్వర్, జీ టి శ్రీనివాస్, రేటికల్ నందీశ్వర్, ఈగ వెంట్రాంరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు యుగంధర్,పిల్లి శేఖర్,అహ్మద్ అజజ్ అడ్డు,యాదగిరి చిన్న,జూపల్లి శంకర్,ఆకుల శ్రీశైలం,యాదవాచారి,చెట్ల నర్సింహా,చీపిరి రవి యాదవ్,మాహిమూద్, అశోక్,లంకాల రఘు,వెంకటేష్, రాజశేఖర్ మరియు నాయకులు పాల్గొన్నారు.







# బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం..

**చేవెళ్ల పార్లమెంటు ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు విస్తృత ప్రచారం**

**గ్రామ కమిటీ అధ్యక్షుడు రాములు గౌడ్, మండల మాజీ కార్యదర్శి గుండుమల్ల నర్సిములు**

**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కులకచెర్ల మండల పరిధిలోని తిర్మలపూర్ లో పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి ఆదేశాల అనుసారంగా బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాములు గౌడ్,మండల మాజీ ప్రధాన కార్యదర్శి గుండుమల్ల పెద్ద నర్సిములు పార్టీ ముఖ్య కార్యకర్తలతో కలిసి ప్రతి గడపగడపకు గులాబీ కరపత్రాలతో తిరిగి ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ,ప్రతీ ఇంటింటికీ వెళ్ళి కారు గుర్తు కే ఓటు వేయాలనీ ప్రచారం నిర్వహించినారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకి ఏమి కావాలో అభివృద్ధి ఎలా చేయాలో తెలిసిన నాయకుడు మాజీ సీఎం కేసీఆర్ అని కొనియాడారు.ఆయన బలపర్చిన చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మీద ప్రజలలో నమ్మకం కనిపిస్తుందన్నారు.ఇదే నమ్మకంతో మే 13న జరిగే ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్ కి ప్రజలు పట్టం కట్టాలని కోరారు.బీఆర్ఎస్ హయాంలోనె తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు,రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు ఈకార్యక్రమంలో అంజిలయ్య గౌడ్,వి.సత్యనారాయణ గౌడ్,కనకము బచ్చయ్య,కుమ్మరి వెంకటయ్య,కామని కృష్ణ,మరియు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముదిరాజ్ బిడ్డకే మా మద్దతూ

**చేవెళ్ల గడ్డమీద ఎగిరేది గులాబీ జెండానే**

**కాసాని జ్ఞానేశ్వర్ ని 35 వేల ఓట్ల మెజారిటీతో గెలిపిస్తాం**

**బారాస మాజీ మండల కార్యదర్శి గుండుమల్ల పెద్ద నర్సిములు**

**కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల బారాస పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి తీర్మాలాపూర్ గుండుమల్ల పెద్ద నర్సిములు పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా అన్నారు.చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని 35 వేల ఓట్ల మెజారిటీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలన ద్వారానే బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు,నిరుపేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలో ప్రజల వద్దకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేవలం కెసిఆర్ కే దక్కిందని అన్నారు.ఆయన పరిపాలనలో పరిగి ప్రాంత ముద్దు బిడ్డ అనునిత్యం నిరుపేదల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో పని చేస్తున్న పార్టీ కార్యకర్తలు ఒక సైనికులుగా పని చేసి పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల గడ్డమీద అధిక మెజారిటీతో ఎంపిని గెలిపించి గులాబీ జెండాను మరొకసారి ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు.2018 ఎన్నికలలో మహేష్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి పదవి బాధ్యతలు చేపట్టిన క్షణం నుంచి నిత్యం ప్రజల కోసమే పరి తపిస్తూ అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను కెసిఆర్ అధ్యక్షతన పరిగి ప్రాంతానికి ప్రవేశ పెట్టినారని గుర్తు చేశారు.ప్రతి గ్రామంలో మౌలిక వసతులతో పాటు డ్రైనేజీలు,సిసి రోడ్ల నిర్మాణం,తారు, బిటి రోడ్ల నిర్మాణంతో అనేక సంక్షేమ పథకాలను నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రానికి తీసుకు వచ్చే విధంగా పని చేశారు.గ్రామాలను కలుపుతూ తారు రోడ్లు నిర్మాణం చేపట్టి అభివృద్దే లక్ష్యంగా పరిగి ప్రాంత పరి పాలనను కొనసాగించి నీతికి,నిజాయితీకి,ధర్మానికి,వ్యక్తిత్వానికి మారు పేరన్నారు. ఈ నియోజకవర్గ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి వేలకోట్ల నిధులను తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చి విలువలకు నిదర్శనం,భవితకు మార్గదర్శిగా పరిగి నియోజకవర్గ ప్రజల గుండె చప్పుడు మహేష్ రెడ్డి అని కొనియాడారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలు పట్టణానికి పట్టు కొమ్మలాంటివని వాటిని ఎప్పుడు అభివృద్ధి పరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నా వారి నాయకత్వంలో కుల్కచర్ల మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు పని చేయడం గర్వాంగా ఉందని అన్నారు.ఈ నెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ముదిరాజ్ ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ కు బహుజనులము ఏకమై కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్థామని అన్నారు.కాసాని జ్ఞానేశ్వర్ ను ఎంపిగా గెలిపించుకోని పరిగి ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి దిశగా చేద్దామని పేర్కొన్నారు.



# మూలకున్న ముసలవ్వ సైతం మోదీకి జై కొడుతుంది

**రెండు లక్షల మెజార్టీతో డీకే అరుణమ్మ విజయం ఖాయం**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

మహబూబ్ నగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరుణమ్మ గెలుపు కోసం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఎన్నికల ప్రచారం 5వ రోజు ఫరూఖ్ నగర్ మండలంలోని వెల్ జెర్ల, వెంకన్న గూడ, కొండన్న గూడ, బుచ్చి గూడ, కమ్మదనం, గంట్లవెల్లి, మధురాపూర్ తదితర గ్రామాల్లో ఉధృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది.

ప్రచార కార్యక్రమంలో భాగంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...

ఏ ఊరికి వెళ్ళిన ఏ పల్లెకు వెళ్లిన మూలకున్న ముసలవ్వ సైతం మోదీకి జై కొడుతున్నారని అన్నారు.

రెండు లక్షల మెజారిటీతో అరుణమ్మ గెలవడం ఖాయం అని అన్నారు.

మన బిజెపి అభ్యర్థి అరుణమ్మను గెలిపించుకుంటే మహబూబ్ నగర్ పార్లమెంట్ ను అభివృద్ధి చేసుకుందామని అన్నారు.

ప్రపంచ దేశాలు మొత్తం మోదీ వైపు చూస్తున్నారని అన్నారు.

ఉగ్రవాదం అణిచివేసి రామ రాజ్య స్థాపనకు కృషి చేస్తున్నారని అన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రజలు మరొకసారి మోసపోవద్దని అన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలు కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని కోరారు.

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు.

మోదీ సంక్షేమ కార్యక్రమాలు అన్ని వర్గాల వారికి సంక్షేమ పలాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# అభివృద్ధి వైపే ప్రజానీకం





**సొంతగూటికి చేరుకున్న రాయికల్ మాజీ సర్పంచ్ ఆశన్న గౌడ్**

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన రాయికల్ ఆశన్న గౌడ్ , మాజీ సర్పంచ్ కృష్ణయ్య , మాజీ సర్పంచ్ రతన్ సింగ్, శంకరయ్య, పాండుగౌడ్, శ్రీనివాస్, శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే , మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి స్వాగతం పలికారు.తిరిగి సొంతగూటికి కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ కుటుంబంలో వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఆశన్న గౌడ్ అన్నారు.ఈనెల 13వ తారీకున జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి గెలుపుకు కృషిచేసి మంచి మెజార్టీ వచ్చేలా చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర కాశినాథ్ రెడ్డి, జడ్పీటీసీ వెంకట్రామిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీ అరుణ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోపరాజు పల్లి లో.ప్రచారంలో దూసుకుపోతున్న సిపిఎం



**స్థానికుడు ఆశీర్వదించి పార్లమెంట్ పంపించండి**

**.గాజుల ఆంజనేయులు సిపిఎం**

**మండల కమిటీ సభ్యులు**

**భువనగిరి మే 3 ప్రజా గొంతుక ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని గోపరాజుపల్లి గ్రామంలో సిపిఐఎం పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్నుని గెలిపించాలని గోపరాజుపల్లి గ్రామంలో శుక్రవారం ఎంపీ అభ్యర్థి జహంగీర్ వచ్చిన సందర్భంగా అదే గ్రామానికి చెందిన గాజుల ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ స్థానికుడు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండే కార్మికుల రైతుల బాధలు తెలిసిన ఎండి జహంగీర్ ను. గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ఆయన గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు రైతు పక్షపాతి కార్మిక పక్షపాతి పేద ప్రజల బంధువు పేదరికంలో నుండి వచ్చిన వ్యక్తి అలాంటి వ్యక్తులను గెలిపించుకోవడం మన ధర్మమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐఎం శాఖ కార్యదర్శి ఏనుగుల నరసింహ. గాజుల వెంకటేశం గాజుల మల్లయ్య రాజయ్య సంజీవ లక్ష్మమ్మ లక్ష్మమ్మ పద్మ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరప్రత్యుత్తరాల్లో సమాచార హక్కు చట్టం-2005 'లోగో' ఉండాలి:- రాష్ట్ర అధ్యక్షులు కొర్ర, కిషన్ నాయక్

**ప్రజా గొంతుక మే 3 ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ**



సమాచార హక్కు చట్టానికి బహుళ ప్రచారం కల్పించి ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టంపై ఓ చిహ్నం (లోగో )కు రూపాకల్పన చేసింది. దేనికి విశేష ప్రచారం కల్పించడం ద్వారా సామాన్యుడు అవసరమైన సమాచారంతో పాటు పాలనలోని లోటుపట్లను ఎత్తి చూపించే అవకాశాలను ఇవ్వాలని భావించి లోగోను రూపొందించింది. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు (డీవోపీటీ ఓఎం నెం. ఎఫ్ 1/13/2010–ర్ తేది :24-1-2011, ఏపీ ప్రభుత్వ సరుక్యులర్ యు.వో.నోట్ నెం.5332/జీపీఎం%ఴ%ఏఆర్/2011 తేది : 19-10-2011)జారీ చేసింది. అధికార యంత్రంగం చేయు ఉత్తర ప్రత్యుత్తరలాన్నింటిలో సమాచార హక్కు చట్టం లోగోను తప్పనిసరిగా వినియోగించాలని ఆ ఆదేశాల్లో స్పష్టంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేర్కొన్నాయి.వ్యక్తిగత, ప్రజాసమస్యల పరిష్కారం కోసం, సలహాలు సూచనలు కోసం సంప్రదించవలసిన ఫోన్ నెం. %ఖీఔ ℸ×% రాష్ట్ర అధ్యక్షులు కొర్ర. కిషన్ నాయక్,9885122005 తెలియపర్చుతాను

## జహంగీర్ ను గెలిపించాలని ప్రచారం

**భువనగిరి మే 3 ప్రజా గొంతుక ప్రతినిధి:**



భువనగిరి పరిధిలోని.తుక్కాపురం గ్రామంలో ఉపాధి హామీ కరువు పని ప్రాంతం కేంద్రాన్ని సందర్శించి ఉపాధి హామీ కార్మికుల పని పరిస్థితులను తెలుసుకొని పాలకవర్గాల విధానాలను ఎండగడుతూ సిపిఎం పార్టీ ఉద్యమ చరిత్రను తెలియజేస్తూ .సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ .సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసే అత్యధిక మెజారిటీతో గెలిపించాలని.ఉపాధి కార్మికులను నరసింహ కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పల్లెర్ల అంజయ్య, వడ్డెబోయిన వెంకటేష్ ,కొండాపురం యాదయ్య, గుండెబోయిన దానయ్య, బాల్రెడ్డి, ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకు పోతున్న బీజేపీ



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

బీజేపీ ఎన్నికల ప్రచారంలోడోర్ టు డోర్ ప్రచారం చౌటుప్పల్ మండలం డి నాగవరం గ్రామంలో బీజేపీ శ్రేణు లు ప్రతి ఓటర్ను కలిసి బీజేపీ కి ఓటువేసిభువన గిరి ఎంపిఅభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ కమలంపూవు గుర్తుని కు ఓటువేసి గెలిపించాలని కోరారు.ఈ కార్య క్రమంలో బీజేపీ మండల ఉపా ధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాసచారిసిలివేరురమేశ్,పందులశరత్,గట్టుపవన్ తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్ 17వ వార్డులో బి ఆర్ ఎస్ ఇంటింటా ప్రచారం







ప్రజా గొంతుక న్యూస్:

రామకృష్ణాపూర్ పట్టణంలో శుక్రవారం 17వ వార్డు లో పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ.అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటేయాలని మున్సిపాలిటీలో స్థానిక వార్డు కౌన్సిలర్ రామిడి ఉమాదేవి - కుమార్ రామిడి లక్ష్మికాంత్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వార్డు అధ్యక్షులు అప్పాల రవి,బత్తుల మొగిలి, మారపాక రవీందర్, శివయ్య ప్రభుదాస్,సురేష్,సోషల్ మీడియా నవీన్,యువ నాయకులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఉష్ణోగ్రతలు తీవ్ర స్థాయిలో ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలి. డాక్టర్ శ్రీధర్





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పగటి ఉష్ణోగ్రతలు తీవ్ర స్థాయిలో నమోదవుతున్న దృష్ట్యా ఎండాకాలంలో ఎక్కువ శాతం తెల్లని, వదులుగా ఉండే దుస్తులు ధరించాలని, ద్రవ పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. వడదెబ్బ తగిలిన వారికి ఓఆర్ఎస్ ద్రావణం తాగించాలని తెలిపారు. సాధ్యమైనంత వరకూ ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకూ బయటికి రావొద్దని, అత్యవసరమైతే గొడుగు వేసుకుని తగు జాగ్రత్తలు పాటిస్తూ వెళ్లాలని సూచించారు.ప్రజలు అత్యవసరమైతేనే ఇంటినుండి బయటకు రావాలని కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లక్ష్మీ కాలనీ గ్రామంలో శు క్రవారం కొయ్యూరు పిహెచ్సి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో చిరు వ్యాధులతో బాధపడుతున్న వారికి చికిత్స, మందులు అందించారు.

# జాతీయ ఉపాధి కూలీలకు కనీస వేతనం నాలుగు వందల రూపాయలు





-బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో శుక్రవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పెద్దపెల్లి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించినారు 100 రోజుల పని దినాల కూలీలతో కలిసి మాట్లాడుతూప్రస్తుత పరిస్థితుల్లో భారతదేశానికిరాహుల్ గాంధీ ప్రధానమంత్రికావాలి అంటే.తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం కోసంపునాదులు వేసిన

గడ్డం వెంకటస్వామి కాక రాజకీయ వారసుడు మనవడు

పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి ఎంపీగా గా గడ్డం వంశీ గెలవాలి. అని

మే ఈ నెల నుండి జాతీయ ఉపాధి కూలీలకు రోజుకు కనీస వేతనంగా

400/- రూపాయలుకేంద్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వెంటనే అమలు చేయబడుతుందని పేర్కొన్నారుదేశం కోసం ప్రాణాలు అర్పించినఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ ప్రాణాలు త్యాగాలు చేసిన మహానుభావుల కుటుంబంలో పుట్టిన రాహుల్ గాంధీ.ని

ప్రధాన మంత్రిగా కావడం కోసం ఒక్కసారి అవకాశం ఇవ్వండిఇందిర గాంధీకి, రాజీవ్ గాంధీకివేసినట్టుగా భావించి గడ్డం వంశీకృష్ణ. నుపెద్దపల్లి పార్లమెంట్ ఎంపీగా గెలిపించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుపతి రెడ్డిని కలిసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కాంగ్రెస్ జిల్లా నాయకులు గణపురం బచ్చిరెడ్డి,బండవేలికిచర్ల దామోదర్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తమ్ముడు కొడంగల్ ఎన్నికల ఇంచార్జ్ తిరుపతి రెడ్డిని హైదరాబాద్ పట్టణంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా వికారాబాద్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి మీ వంతు సహాయంగా ముఖ్య మంత్రికి తెలియజేయాలనీ అన్నారు.గత ప్రభుత్వం వికారాబాద్ జిల్లాను ఏర్పాటు చేసింది కానీ ఏ మాత్రం అభివృద్ధి చేయలేరాని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనె బడుగు బలహీన వర్గాలకు చెందిన జిల్లా ప్రజలకు తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు.

## ముస్లిం మైనార్టీలతో ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మే 03





మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు శుక్రవారం సంగారెడ్డి పట్టణం నల్సాబ్ గడ్డ లో ముస్లిం మైనారిటీలను కలిశారు. మైనార్టీ నాయకులు షఫీ హఫీజ్, అజ్జు భాయ్, మొజీబ్, కుతుబ్ లతో కలిసి టీ తాగారు. నల్సాబ్ గడ్డ తోపాటు పట్టణ కేంద్రంలో ఎన్నికలకు సంబంధించి వారితో ముచ్చటించారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డులతో ప్రచారం నిర్వహించారు. మైనారిటీలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. తనను ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధితోపాటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బబ్బు, ఫయాజ్, జహీర్ తదితరులు పాల్గొన్నారు సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని మస్జిద్ ను ఎంపీ అభ్యర్థి నీలం మధు సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థితో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు జరిపించారు. అనంతరం దర్గాలో ప్రార్థనలు చేసి చాదర్ ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు..

# కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

ప్రజల కోసం పోరాడేది ఎర్రజెండా మాత్రమే

సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ కు ఓటేసి గెలిపించండి.

చేరుపల్లి సీతారాములు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు

భువనగిరి మే 3 ప్రజా గొంతుక ప్రతినిధి

భువనగిరి పార్లమెంటులో ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలకు లేదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు అన్నారు

శుక్రవారం.ఎన్నికల ప్రచారంలో మండల పర్యటనలో భాగంగా వలిగొండ మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నేడు పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో సిపిఎం అనేక ప్రజా పోరాటాలను నిర్వహించిందని కాంగ్రెస్, బిజెపి,టిఆర్ఎస్ పార్టీలు ప్రజల కోసం ఏం ఉద్యమాలు నిర్వహించారు తెల్పాలని అన్నారు ఎన్నికల్లో డబ్బు మద్యం విపరీతంగా పంచి గెలవాలని ఉద్దేశంతో ముందుకు వస్తున్నారని వారందరినీ ఓడించాలని ప్రజల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని కోరారు ఈ ప్రాంతం నుండి రెండుసార్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి సోదరులు ఎంపీలుగా గెలిచిన నియోజకవర్గం అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేకపోయారని విమర్శించారు కాంట్రాక్టులు పైరవీలు తప్ప వీటివల్ల ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ నుండి ఎంపీగా గెలిచిన బూర నర్సయ్య గౌడ్ నాడు ప్రజలకు ఏమి చేయకుండా నియోజకవర్గంలో అందుబాటులో లేకుండా ఢిల్లీ చుట్టూ ప్రదర్శనలు చేశారని పదవి పోయిన తర్వాత వెంటనే పార్టీ మారి బిజెపిలోకి పోయి మళ్లీ బిజెపి అభ్యర్థిగా ముందుకు వస్తున్నారని ప్రజల కోసం ఏం చేశాడో ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ అభ్యర్థి ఎక్కడి నుండి వచ్చారో ప్రజలు అర్థం చేసుకోవాలని అని ఆయన అన్నా



సిపిఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన్ని పనిచేస్తుందని ఈసారి ఎన్నికల్లో స్థానికుడైన నన్ను గెలిపించి పార్లమెంటుకు పంపించాలని కోరారుఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ తీగల సాగర్ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య కొండమడుగు నరసింహ తప్పెట్ల స్కైలాబ్ బాబు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు కల్లూరి మల్లేశం దోనూరు నర్సిరెడ్డి దాసరి పాండు సిపిఎం మండల కార్యదర్శి సిరిఫంగి స్వామి జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ మెరుగు వెంకటేశం కూర శ్రీనివాస్ కల్యూరి రామచందర్ మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు వాకిటి వెంకటరెడ్డి ఏలే కృష్ణ కందడి సత్తిరెడ్డి కవిడే సురేష్ దుబ్బ లింగం కర్ణ కంటి యాదయ్య వేముల నాగరాజు దొడ్డి బిక్షపతి వేముల జ్యోతిబసు పల్చం లింగం ఉండ్రాటి పాపయ్య తదితర నాయకులు పాల్గొన్నారు

# దేశంలో విధ్వంసం అవుతున్న రాజ్యంగా వ్యవస్థలు..!

- బీఆర్ఎస్ ను స్కానింగ్ చేసి రిజల్ట్ ఎలా ఇచ్చారో.!
- దేశంలో బిజెపి ని కూడా అలాగే స్కానింగ్ చేసి రిజల్ట్ ఇవ్వాలి.!
- ప్రేమ పునాది మీదనే సమాజ నిర్మాణం జరగాలి.!
-2024 తర్వాత మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే ఇలాంటి మీడియా సమావేశాలు ఉంటాయో లేదో.!
- టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని శాసన కార్యనిర్వాహక న్యాయవ్యవస్థ సైతం విధ్వంసం అవుతుందని రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలని ప్రజాస్వామ్య విలువలు పెరగాలని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే నాయకులను ప్రజలు నిలదీయాలని ప్రజాస్వామ్యం అంటే స్వేచ్ఛ సమానత్వం అన్నారు. ప్రేమ పునాది మీదనే సమాజ నిర్మాణం జరగాలని కానీ నేడు దేశంలో రాను రాను మానవ సంబంధాలు కోల్పోతున్నయ్యాని సమాజంలో విలువలు ఉండాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులకు నేటి బీజేపీ పాలకులు తూట్లు పొడుస్తూ ప్రశ్నించే మేధావులను,రచయితలను, న్యాయవాదులను,జర్నలిస్టులను అక్రమ కేసులతో జైల్లో నిర్బంధిస్తున్నారని మరోసారి బీజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగ వ్యవస్థలు మరింత విధ్వంసం అయ్యే అవకాశాలు ఉన్నాయని 2024 తర్వాత మరోసారి బీజెపి అధికారంలోకి వస్తే జర్నలిస్టులతో కలిసి ఇలాంటి మీడియా సమావేశాలు ఉంటాయో లేదో అనే అనుమానం తలెత్తుతుందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సింది మేధావులు కవులు రచయితలు జర్నలిస్టులే కాదు ప్రజలు కూడా చైతన్యవంతమై ప్రశ్నించాలన్నారు. ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అని కానీ ప్రస్తుతం ప్రజల మధ్య కుల మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని వాటి ద్వారా ప్రజలకు ఎలాంటి ఉపయోగంలేదన్నారు.అభివృద్ధి గురించి ఎంతో చెప్తున్నా అస్సలు ఏం అభివృద్ధి జరిగిందో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాల తీరును ప్రశ్నించారు.ఎన్నికల సమయంలో ఓట్లు అడగడానికి వస్తున్న బీజేపీ,బీఅర్ఎస్ నాయకులను ప్రజలు నిలదీయాలన్నారు.

# దేవుళ్ల పేరుతో బీజేపీ రాజకీయం చేస్తూ.. దేవుళ్లకే శఠగోపం పెట్టింది

## -ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

దేవుళ్ల పేరుతో రాజకీయం చేస్తూ.. దేవుళ్లకే శఠగోపం పెట్టిన బీజేపీ అని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సంచలన వ్యాఖ్యలు చేశారు.బల్మూరు మండలంలోని బాణాల గ్రామంలో పార్లమెంట్ లో లోక్‌సభ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగినా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన వంద రోజులు పనికి గత పది ఏళ్ల నుంచి బీజేపీ ప్రభుత్వ కూలీ పెంచలేదని అన్నారు.అంతే కాకుండా పేదల ఉపయోగించి వస్తువులపైన పన్నులు వేసి పీడుస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులే తప్ప గత పది సంవత్సరాల నుంచి బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి పనులు ఎక్కడా చేయలేదన్నారు. అయోధ్య రాముడు పేరుతో దేశంలో అన్ని కుటుంబాల నుంచి లక్షల కోట్లు చందాలు వలసూలు చేసి, ఖర్చు పెడుతున్నారే గాని, తెలంగాణలో రాష్ట్రంలో ఉన్న భద్రాచలం రాముడికి మొండి చేయి చూపిస్తున్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి, ఆర్టీసీ చార్జీలు పెంచారు. పేదలు ఉపయోగించే ప్రయాణ వాహనాలకు భారంగా మార్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో రాగానే మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, కేంద్రంలో కొత్త నిబంధనాలతో ఉద్యోగుల భద్రత లేకుండా చేశారు. మహిళా సంఘాలకు ప్రభుత్వం చేయూతనిచ్చేందుకు పథకాలను ప్రవేశపెడుతుంది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మహిళా సంఘాలకు ఇచ్చేందుకు ఆలోచిస్తున్నాం అన్నారు. ఉపాధి హామీ పథకం వ్యవసాయానికి అనుసంధానం చేసి రైతులకు ఉపయోగపడనంగా చేస్తామని అన్నారు. గత పది సంవత్సరాల నుంచి ఒక్క



రేషన్ కార్డు గాని, కొత్త పింఛన్ లబ్ధిదారులను ఎంపిక చేయలేదన్నారు. రాహుల్ గాంధీ కుటుంబం పేదల కోసం అనేక పోరాటాలు చేశారు ప్రజల సంక్షేమాన్ని కోరుకుంటున్నారు. వాళ్ళు ఏనాడు పదవికి ఆశపడలేదు. రాహుల్ గాంధీకి ఒక అవకాశం ఇచ్చి పేదల అభివృద్ధికి తోడు అవుదాం, దేశ అభివృద్ధిలో భాగస్వాములు అవుదామని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మోపతయ్య,కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ విష్ణు,నాయకులు హంక్య నాయక్,సంపంగి రమేష్, పెద్దమ్మ తిరుపతయ్య,బిచ్య నాయక్,మహేష్, బిక్య,శేఖర్,సుధాకర్,చండీ,బిచన్న నాయక్,రవి,చెన్నకేశవులు,రవి నాయక్, చంద్యా,రాములు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీని గద్దె దించి రాహుల్ గాంధీని ప్రధానిని చేద్దాం

-అబద్ధాలతో మీ ముందుకు వస్తున్న బీజేపీ బిఆర్ఎస్ మాటలను నమ్మొద్దు.

-కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ప్రజా గొంతుక ప్రతినిధి: శాయంపేట 03/05/24

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పార్లమెంట్ ఎన్నికల్లో మోదీని గద్దె దించి, రాహుల్ గాంధీ గారిని ప్రధానిని చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఈరోజు భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని శాయంపేట మండలం పెద్దకోడెపాక, మైలారం, శాయంపేట మండల కేంద్రంలో జరిగిన మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ దూదిపాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీఎస్సార్ పాల్గొన్నారు. అనంతరం అక్కడ కార్యకర్తలు, ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే ఎల్ మాట్లాడుతూ బీజేపీ అబద్ధాల ఫ్యాక్టరీ అని, ఓటమి భయంతో ఆ పార్టీ చెప్పే అబద్ధాలకు మోసపోవద్దని కోరారు. మోదీ ప్రభుత్వంలో పెట్రోల్, డీజిల్, వంట నూనె, సిలిండర్లు, ఎరువులు, పప్పులు, కూరగాయల ధరలు పెంచి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు.మోదీ ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోకుండా,కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాచేలా పాలన చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే దేశంలో ఉన్న అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. వరంగల్ పార్లమెంట్ లో డాక్టర్ కడియం కావ్య ను



అత్యధిక మెజారిటీ తో గెలిపించుకోవాలని సూచించారు.అనంతరం పెద్దకోడెపాక గ్రామ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లోకి చేరిక.

పెద్దకోడెపాక గ్రామ బీఆర్ఎస్ నాయకులు పలువురు కాంగ్రెస్ లోకి చేరారు వారికి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో రేణుకుంట్ల పృథ్వీరాజ్,మంద నరేష్, కుక్కల రాజు, కుక్కల సంతోష్ ఉన్నారు.

# దేశ ప్రజలకు మోడీ పాలన అవసరం

## మోడీ తోనే దేశ అభివృద్ధి సాధ్యం. సీతారాం నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రీ కొత్తగూడెం జిల్లా

చర్ల మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బిజెపి కార్యకర్తల సమావేశం సీతారాం నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.పార్లమెంట్ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి మోడీ ని గెలిపించడం కోసం ప్రతి ఒక్కరూ కలిసి రావాలి.ఎంపీ, ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాలు కవిత పరిపాలన చేసిన భద్రాచలం డివిజన్ అభివృద్ధికి నోచుకోలేదని, కాంగ్రెస్,బిఆర్ఎస్ కి ఓటు వేస్తే చెత్త కుండీలో పడేసిన రీతిలో ఓటుకు విలువ ఉండదన్నారు. భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెం, ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతమని సీతారాం నాయక్ గురించి తెలుసుకోవాలని, ఒకప్పుడు పాస్ పోర్ట్ తీసుకోవాలంటే హైదరాబాదుకి వెళ్లాల్సిందేనని, ఇప్పుడు మహబూబాబాద్ లో పాస్ పోర్టు ఇస్తున్నారని, దీనికి కృషి చేస్తామని, దీనికి సాక్ష్యం తుమ్మల నాగేశ్వరరావు అని తెలిపారు.

పార్లమెంటులో ఎన్ని భాషలు అయినా మాట్లాడే సామర్థ్యం ఉందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికే గ్యారంటీ లేదు.హామీలు ఎలా అమలు చేస్తారు. దేశంలో పేద ప్రజలకు 5 కిలోల ఉచిత బియ్యం అందిస్తున్నది మోడీ ప్రభుత్వం.

ఫిఫ్తు షెడ్యూల్ గా ఉన్న నాలుగు మండలాలో కేంద్ర విద్యాలయాలు, నవోదయ,డిగ్రీ కాలేజ్, ఫైర్ స్టేషన్ ఇంకా ఎన్నో సమస్యలు దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి జరిగేలా కృషి



చేస్తానన్నారు.గతంలో పాండురంగాపురం నుండి భద్రాచలం వరకు రైల్వే ట్రాక్ కి పునాదులు వేసామన్నారు.ఈ దేశము సుస్థిరమైన దేశంగా చేయాలనే ఉద్దేశంతో ఉన్నానని, ప్రతి ఒక్కరూ కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, భద్రాచలం నియోజకవర్గ మండలాల ప్రజలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు.తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# హామీలన్నీ అమలు చేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

కల్వకుర్తి నియోజకవర్గం (ప్రజా గొంతుక ప్రతినిధి బివి.పార్థు)

శుక్రవారం కల్వకుర్తి నియోజకవర్గం కేంద్రంలో మాజీ మంత్రి చిత్త %జ%రంజన్ దాస్ ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి, మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఇందిర శోభ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి కాంగ్రెస్ వస్తే రాష్ట్రంలో అన్ని పథకాలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. పేదల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, పేద ప్రజలే కాంగ్రెస్ కు దేవుళ్ళు అన్నారు. దేవుళ్ళ పేరుచెప్పి బిజెపి రాజకీయం చేస్తుందని, గత పది ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం గత 10 సంవత్సరాలలో తెలంగాణ ప్రజలకు చేసిందేమి లేదని ఆయన విమర్శించారు. 20 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులే ఈ నియోకవర్గంలో ఉన్నాయి, కొత్తగా ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరిట 6.50 వేల కోట్ల రూపాయలు అప్పుచేశారు. 1లక్ష్య 20 వేల రూపాయలు దోచుకున్నాడు కేసీఆర్ అని బహిరంగ ఆరోపణలు చేసిన ఆర్ఎస్పి నేడు బిఆర్ఎస్ పార్టీలో చేరావన్నారు. నాడు పాలమూరులో రైతులకు నీళ్లు ఇచ్చినుంటే వలసలు ఆగేవి, పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా కల్పించలేని ప్రభుత్వాలు ఏ మోకం పెట్టుకొని ఈ రోజు ఓట్లు అడుగుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా నాగిళ్ళ గ్రామం వరకు 35 వేల ఎకరాలకు సాగు నిరు అందిస్తాం, నియోజకవర్గ ప్రధాన కూడలి ఆమనగల్లులో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు వున్న ఆమనగల్లు పట్టణాన్ని ఎన్నికల అనంతరం ప్రత్యేక చొరవ తీసుకోని ముఖ్యంగా 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్,



జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి పెద ప్రజలకు అందుబాటులో తీసుకువస్తానని ఎమ్మెల్యే నారాయణ రెడ్డి తెలియజేశారు. రేపు గద్వాల్ లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ పాల్గొనే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు.రవిని ఆదరించి, మే 13న పార్లమెంటు ఎన్నికల్లో చెయ్యి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుండి పలువురు నాయకులను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బ్రృంగి ఆనంద్, సుదర్శన్ రెడ్డి, యువ నాయకుడు శశి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ శ్రీచక్ర ఆలయంలో
# ఎంపీ అభ్యర్థి నీలం మధు పూజలు



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మే 03

సంగారెడ్డి ఫసల్ వాది పంచముఖ శ్రీచక్ర ఆలయం మఠం సంకీర్తన కార్యక్రమాలకు మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు హాజరయ్యారు. ఆలయం స్థాపించి 8వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి నీలం మధు, సంగారెడ్డి డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి తో కలిసి వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ .

## జిన్నారం మండల వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం పాల్గొన్న



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మే 03

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎంపీపీ రవీందర్ గౌడ్ వైస్ ఎంపీపీ రమేష్ పాల్గొని, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మద్దతుగా ఇంటింటి ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలు మహిళలకు ప్రజలకు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేసే దిశగా మెదక్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు తెలిపారు అలాగే ఉపాధి కూలీలతో ఉపాధి హామీలో పాల్గొని వారితో కూర్చొని చర్చించి కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తు పై ఓటు వేయాలని ఉపాధి హామీ మహిళలకు తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేసి మేము ఖచ్చితముగా ఓటు వేసి గెలిపిస్తామని ఉపాధి హామీ కూలీలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల నాయకులు పాల్గొన్నారు.

## దొంగతనాలు జరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వలిగొండ ఎస్సై డి మహేందర్

భువనగిరి మే 3 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి:



యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇటీవలన గత కొన్ని రోజులుగా రాజపేట గుండాల పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఊరికి దూరంగా ఉన్న ఇళ్లలో దొంగతనాలు జరుగుతున్నందున ప్రజల అప్రమత్తంగా ఉండాలని వలిగొండ ఎస్సై డి మహేందర్ విలేకరులకు తెలిపారు దొంగతనాలు ఎక్కువగా ఒంటరిగా ఉన్న నివాస గృహాలలో జరుగుతున్నందున అట్టి ఒంటరి.నివాసాలలో ఉంటున్న ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు విలువైన అభరణాలు ధరించి ఆరు బయట గాని ఇంటిపైన గాని నిద్రించకూడదు అన్నారు ప్రజలంతా తమ విలువైన వస్తువులను జాగ్రత్తపరచుకొని ఎవరైనా కొత్త వ్యక్తులు మీ ప్రాంతాల్లో సంచరించినట్లుగా గమనిస్తే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాల్లో యువత గస్తీ.తిరుగుతూ ఎలాంటి దొంగతనాలు జరగకుండా జాగ్రత్త పడుతూ పోలీసు వాళ్లకు సహకరించాలన్నారు.

## సమాచార హక్కుసమితి జిల్లా గౌరవ అధ్యక్షులుగా కానుగుల వెంకటయ్య నియామకం

ప్రజా గొంతుకన్యూస్/ చౌటుప్పల్



సమాచార హక్కు వికాస సమితి యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులుగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బంగారిగడ్డకు చెందిన కానుగులవెంకటయ్యను నియమిస్తూ ఉత్తర్వులు.జారి చేయనైనది.సమాచార హక్కు చట్టం 2005 పై ప్రజలకు విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించే ఈ సమితిలో సభ్యుడిగా ఉండి,క్రియాశీలకంగా, బాద్యతాయుతంగా పని చేయడానికి సంసిద్ధంగా ఉన్నందున వీరిని పై భాధ్యత లోనియమించనైనది.సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ప్రజలకు సేవచేయడానికి తగినంత సమయం కేటాయించాలని సమితి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో తనవంతు భాధ్యత నిర్వహిస్తూ,సమితి నియమ నిబంధనలకు లోబడి,కమిటీ నిర్ణయాలు,వ్యవస్థాపక అధ్యక్షులు ఆదేశాల ప్రకారం నడుచుకోవాలని,ప్రజలందరి మేలు కోసం కృషి చేయాలని కోరుతూ వీరికి నియామక పత్రం జారీ చేయనైనదని వ్యవస్థాపక అధ్యక్షులు యర్రమాద కృష్ణారెడ్డి అన్నారు.

## వెలువర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉక్కుర్తి స్వామి. నీయామకం



**వలిగొండ మే 3 ప్రజా గొంతుక ప్రతినిధి :**

వలిగొండ మండలంలోని వెలువర్తి. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఉక్కుర్తి స్వామిని మండల నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ తాను కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం అలాగే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి విజయం కోసం గ్రామ శాఖను కలుపుకొని పనిచేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ నూతి రమేష్ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి. నాయకులు బోళ్ల. శ్రీనివాస్. గరిసే రవి బత్తిని లింగయ్య చిలుకూరి సత్తిరెడ్డి మల్లం శ్రీను.ఎడవల్లి యాదయ్య. పెద్దయ్య కాసుల నవీన్ బూడిద బిక్షం పిట్టల గణేష్ జుట్టు రమేష్ బొడిగె కిషన్ బూడిద ప్రభాకర్ పోలేపల్లి ప్రభాకర్ సైదులు గౌడ్ కలుకూరి చంద్రయ్య పరకాల ముత్యాలు కల్కూరి విక్రమ్ మధు ఉపేందర్ నాగరాజు కృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఎన్ఐటీ శిక్షణకు ఏడుగురు విద్యార్థుల ఎంపిక



**ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి:**

వరంగల్ జిల్లా నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు వరంగల్ లోని ప్రఖ్యాత విద్యాసంస్థ ఎన్ ఐ టి లో మూడు రోజుల పాటు జరిగే శిక్షణకు ఎంపికయ్యారు ఈ నెల 3 నుండి 5 వరకు జరిగే యూసుఫ్ అమీద్ కెమిస్ట్రీ క్యాంప్ లో పాల్గొనే అరుదైన అవకాశం తమకు లభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రంగారావు , గైడ్ టీచర్ ఇమ్మాన్యూయెల్ తెలిపారు రసాయన శాస్త్రంలో ప్రయోగశాల కృత్యాలలో వీరు తర్ఫీదు పొందనున్నారు ఎన్ ఐ టి లో జరిగే కెమిస్ట్రీ క్యాంప్ లో పాల్గొంటున్న వారిలో నెక్కొండ జడ్పీ హైస్కూల్ కు చెందిన మానస, రాకేష్ ,సిద్ధార్థ, అర్చన, సరస్వతి, అబూబకర్ సిద్ధిర్, రక్షితలు ప్రధానోపాధ్యాయులు, ఎం రంగారావు, ఏడుగురు విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు.

## జోరుగా బీజేపీ ప్రచారం



**మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకటరామిరెడ్డి**

**జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్**

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం బండ వెలికిచర్ల గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్ రాంరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,మండల ప్రధాన కార్యదర్శి పాశం నరసింహారెడ్డి,మండల కార్యదర్శి అన్నసారం శ్రీశైలం ముదిరాజ్ ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

దేశంలో 3 వసారి ప్రధానిగా నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలి అంటే చేవెళ్ల ఎంపీగా తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక, ప్రశ్నించే గలం, తెలంగాణ ఉద్యమ నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఎంపీగా గెలిపించుకోవాలని అన్నారు.ఉపాధి హామీ కూలీలు కూడా తమ మద్దతు కొండ విశ్వేశ్వర్ రెడ్డికె అని స్వచ్ఛందంగా తమ మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిహెచ్.చంద్రలింగం,మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ హనుమంతు, పరిగి అసెంబ్లీ బీజేవైఎం కన్వీనర్ గడుసు మహిపాల్,మండల ఉపాధ్యక్షులు జుట్టు వెంకట్ రెడ్డి,కామునిపల్లి శ్రీనివాస్,జట్టూరి సాయి,పోల్కంపల్లి కృష్ణ,పెద్ద తెలుగు ఆంజనేయులు,బడంపల్లి లాలయ్య,నాగమల్ల అంజి,గంగా బాయ్ రాజు,గాజుల అంజిలయ్య, మడుగు చిన్న నీలయ్య,ఇప్పలి రామకృష్ణ,జట్టూరి శ్రీను,గుటికే శ్రీను, మల్కా కృష్ణ,మల్కా రమేష్,ముక్క గళ్ళ శాంతప్ప,మంగలి అంజి మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు రైతు మృతి



**ప్రజా గొంతుక మే 3 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి**

ములకలపల్లి మండలం లో పూసగూడెం గ్రామపంచాయతీ ఒడ్డురామవరం గ్రామంలో పిడుగు పడి రైతు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.మార్కెట్ యార్డ్ వద్ద గత పది రోజుల క్రితం వరి ధాన్యం కోసి రైతులు కళ్ళల్లో ఆరబోశారు.పది రోజులుగా వరి ధాన్యం కళ్ళల దగ్గర కాపలా ఉండడం జరిగింది.ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం నాడు అకాల వర్షానికి పిడుగు పడటంతో బోడ శివరం వయస్సు 40 సంవత్సరాల అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.మరో రైతు గుగులోతు శ్రీను తీవ్రంగా గాయపడ్డాడు.మృతుడికి భార్య అనిత,ఇద్దరు పిల్లలు ఉన్నారు. గాయపడిన గుగులోతు శ్రీను ను పాల్వంచ ఏరియా

### పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి

# గడ్డం వంశీకృష్ణ లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపే లక్ష్యంగా......

**దండేపల్లి మండలంలో మంచిర్యాల్ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లోని మంచిర్యాల్ జిల్లా లో దండేపల్లి మండలం లోని గ్రామాలైన గుడెం, నంబాల, వెల్గనూర్, కాసిపేట, కొండాపూర్, ద్వారక, ధర్మారావుపేట, పెద్దపేట, లక్ష్మీకాంత పూర్, గ్రామాలాల్లో ప్రచారం నిర్వహించి మే 13వ తేదీ జరగబోయే పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గడ్డం వంశీ కృష్ణ ను లక్ష పై చిలుకు భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరినీ కోరిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.

దండేపల్లి మండలంలోని గ్రామాలలో ప్రచారం సాగించిన కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ బీజేపీకి, బిఆర్ఎస్ కి ఓటు వేస్తే మన పక్కన ఉన్న గోదారిలో మునిగినట్లే ఓట్లు కూడా గోదారికే అని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికలలో చెయ్యి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గడ్డం వంశీకృష్ణను గెలిపిస్తే మన ప్రాంతానికి అధిక నిధులు తీసుకొస్తానని మీ ఇంటిలో ఒక అన్నగా తమ్ముడిగా ఒకడినై ఉంటానని మన ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేయడానికి నేనున్నాను అని అన్నారు.

ఈ కార్యక్రమంలోని ప్రచారంలో భాగంగా దండేపల్లి మండలం లోని గ్రామాలకు సంబంధించిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### -కాంగ్రెస్ తోనే ఇందిరమ్మ రాజ్యం అభివృద్ధి సాధ్యం

### -డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి

**కుల్కచర్ల ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని డిసిసి ఉపాధ్యక్షులు బొలసని భీంరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా గడప గడపకు కాంగ్రెస్ కరపత్రాలతో ఇంటికి తిరిగి ప్రచార కార్యక్రమం నిర్వహించినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలి అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు.బడుగు బలహీన వర్గాల కుటుంబాలు బాగుపడాలి అంటే కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి అన్నారు.బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు చెప్పే దొంగ మాటలు నమ్మి మోసపోకూడదని అన్నారు.చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలు ముగిసిన వెంబడే సార్వత్రిక ఎన్నికలలో ప్రవేశపెట్టిన రైతులకు 2లక్షల రుణమాఫీ ఆగస్టు లోపల పూర్తి చేస్తామని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.అదేవిధంగా ఇంకా అనేక సంక్షేమ పథకాలు గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి అందుతాయని ధీమా వ్యక్తం చేశారు.కాబట్టి మే 13న జరగబోయే ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్



పార్టీ అభ్యర్థిని రంజిత్ రెడ్డిని అధిక మెజారితో చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఆనందం, మాజీ వార్డు సభ్యులు మోత్కూర్ వెంకటేష్, రాజమ్మ,మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య,సీనియర్ నాయకులు తమ్మలి రామచంద్రయ్య, చాకలి రామయ్య, బిసి సెల్ గ్రామ అధ్యక్షులు అయ్యాలాగారి కృష్ణయ్య,లింగంగారి రాములు, జాఫర్,వెంకటేశం, భీమయ్య,షాభీర్, సోషల్ మీడియా కొమ్ము శ్రీనివాస్,కొడుదుటి బాను, మురళి,కేశలు,మహేందర్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,ఉన్నారు.

# పత్రికా స్వేచ్ఛను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత

**-ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసరి రవి.**

**-ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో పండ్లు పంపిణీ.**

**ప్రజా గొంతుక ప్రతినిధి జగిత్యాల జిల్లా: రాయికల్**

ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్తంభంగా,ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న పత్రికలను,పత్రికలలో సైనికులుగా పనిచేస్తున్న పాత్రికేయుల హక్కులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసరి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ అన్నారు.ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయికల్ పట్టణంలోని ప్రభుత్వం వైద్యశాలలో గర్భిణీలకు,బాలింతలకు, అలాగే వైద్యం పొందుతున్న వ్యక్తులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రజల సమస్యలను,ప్రభుత్వాల,అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం తన కలంతో అక్షరాన్ని ఎక్కుపెట్టి, నిరంతరం శ్రమిస్తున్న పత్రిక విలేకరుల ఐక్యతకు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన అన్నారు.పత్రికా స్వేచ్ఛకు, పాత్రికేయుల హక్కులకు సముచిత స్థానం కల్పించి ఐక్యరాజ్యసమితి ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం గా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని, పాత్రికేయుల హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించే ఎంతటి వారైనా చట్టపరంగా శిక్షార్హులేనని వారు పేర్కొన్నారు. అవినీతి మూలాలను అంతమొందించే విధంగా నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో పాత్రికేయులు ముందుండాలని సూచించారు. సమాజం సన్మార్గంలో నడవాలన్న, ప్రభుత్వాల పెత్తనాలు ప్రజలపై తగ్గాలన్న, సమాజంలో అవినీతి అసమానతలు తొలగాలన్న పత్రికకు పాత్రికేయులకు స్వేచ్ఛ



కల్పించాల్సిన ఆవశ్యకత అధికార యంత్రాంగంపై ఉన్నదని వారన్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న పాత్రికేయ కుటుంబాలను సైతం ప్రభుత్వాలు ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్,నాగిరెడ్డి రఘుపతి,సంయుక్త కార్యదర్శి గంగాధరీ సురేష్,కార్య వర్గ సభ్యులు ఇమ్మడి విజయ్ కుమార్,చెలిమెల మల్లేశం,వైద్యులు అందే ఉదయ్ కుమార్,సతీష్,ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్,మండల ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి, ప్రశ్నించే గొంతుక

# -తీన్మార్ మల్లన్నకు మద్దతుగా చిలువేరు సమ్మయ్య గౌడ్ మరియు టీం

ప్రజా గొంతుక/ కేసముద్రం/ మే/ 3

ఖమ్మం,వరంగల్,నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామాతో ఏర్పడిన ఖమ్మం వరంగల్ నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి శుక్రవారం రోజు నల్గొండ కలెక్టరేట్ ఆవరణములో నామినేషన్ దాఖలు చేశారు. దానికంటే ముందు తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తీన్మార్ మల్లన్న పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తనకున్న కోటిన్నర ఆస్థిని తెలంగాణ ప్రభుత్వానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ద్వారా సి ఎస్ కు అందజేయాలని కోరుతూ, చట్టసభలో నిరంతరం ప్రజల సమస్యలపై కొట్లాడుతూ, నిరుద్యోగులకు ఉద్యోగులకు అండగా ఉంటానని ప్రజలకు కష్టమొచ్చిన కన్నీళ్లు వచ్చినా సంతోషం వచ్చిన ప్రతి దానిలో పాలుపంచుకుంటానని, ప్రతి రూపాయికి జవాబు దారునిగా ఉంటానని ప్రమాణ పూర్తిగా తెలియజేస్తున్నాను.గతంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి పైన పోటీ చేసి తక్కువ ఓట్లతో ఓటమి చెందానని అటువంటిది మళ్లీ



పునరావృతం కాకుండా ఈసారి పట్టభద్రులు ఎమ్మెల్సీ విజయం సాధించేందుకు దోహదపడాలని కోరారు.ఈ సమావేశానికి హాజరైన కేసముద్రం మండల కాంగ్రెస్ నాయకులు చిలువేరు సమ్మిగౌడ్ తన యొక్క పూర్తి మద్దతు తెలియజేస్తూ కేసముద్రం మండలంలో ఉన్నటువంటి దాదాపు రెండువేల గ్రాడ్యుయేట్ ఓటర్లను కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారం తో ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి తీన్మార్ మల్లన్న గెలిపించుటకై నా పూర్తి సహకారం అందజేస్తానని తీన్మార్ మల్లన్న కు మాటిచ్చారు.

ప్రజా గొంతుక

శనివారం 4 మే 2024

# ముదిరాజ్ బిడ్డకే మా మద్దతూ

**చేవెళ్ల గడ్డమీద ఎగిరేది గులాబీ జెండానే**

**కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తాం**

**చేవెళ్ల గడ్డపై బిఆర్ఎస్ జెండాను ఎగరవేస్తాం**

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వినయ్ చారి**

**ప్రజాగొంతుక,చౌడాపూర్:**

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వినయ్ చారీ ఓ ప్రకటన లో మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలన ద్వారానే బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు,నిరుపేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలో ప్రజల వద్దకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేవలం కెసిఆర్ కే దక్కిందని అన్నారు.ఆయన పరిపాలనలో పరిగి ప్రాంత ముద్దు బిడ్డ అనునిత్యం నిరుపేదల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో పని చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఒక సైనికులుగా పని చేసి పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల గడ్డమీద అధిక మెజారిటీతో బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిని గెలిపించి గులాబీ జెండాను మరొకసారి ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు.2018 ఎన్నికలలో మహేష్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి పదవి బాధ్యతలు చేపట్టిన క్షణం నుంచి నిత్యం ప్రజల కోసమే పరి తపిస్తూ, అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను కెసిఆర్ అధ్యక్షతన పరిగి ప్రాంతానికి ప్రవేశ పెట్టినారని గుర్తు చేశారు.ప్రతి గ్రామంలో మౌలిక వసతులతో పాటు డ్రైనేజీలు,సిసి రోడ్ల నిర్మాణం,తాగు ,బిటి రోడ్ల నిర్మాణంతో అనేక సంక్షేమ పథకాలను నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రానికి తీసుకు వచ్చే విధంగా పని చేశారు.గ్రామాలను కలుపుతూ రోడ్లు నిర్మాణం చేపట్టి అభివృద్దే లక్ష్యంగా పరిగి ప్రాంత పరి పాలనను కొనసాగించి నీతికి,నిజాయితీకి,ధర్మానికి,వ్యక్తిత్వానికి మారు పేరన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి వేలకోట్ల నిధులను తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చి విలువలకు నిదర్శనం,భవితకు మార్గదర్శిగా పరిగి నియోజకవర్గ ప్రజల గుండె



చప్పుడు మహేష్ రెడ్డి అని కొనియాడారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలు పట్టణానికి పట్టు కొమ్మలాంటివని వాటిని ఎప్పుడు అభివృద్ధి పరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నా మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు అనిల్ రెడ్డి బాటలో నడుస్తూ బిఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి బడుగు బలహీన ఆశాజ్యోతి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు.ఈ నెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ముదిరాజ్ ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ కు బహుజనులము ఏకమై కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్థామని అన్నారు.కాసాని జ్ఞానేశ్వర్ ను ఎంపిగా గెలిపించుకోని పరిగి ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి దిశగా చేద్దామని పేర్కొన్నారు.

## అదనపు ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి

**- రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

లోక్ సభ ఎన్నికల పోలింగ్ కోసం అవసరమైన అదనపు ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి చేశామని పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శుక్రవారం పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి అదనపు ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు.

పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున 3 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతున్నాయని, భారత ఎన్నికల కమీషన్ 1000 బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అదనంగా కేటాయించిందని, జిల్లాలో రిజర్వులో ఉన్న 1200 బ్యాలెట్ యూనిట్లు కలిపి మొత్తం 2200 బ్యాలెట్ యూనిట్ల మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని తెలిపారు.

మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఈవిఎం యంత్రాలను కేటాయించడం జరుగు తుందని, మొదటి దశ పూర్తి చేసిన తర్వాత సదరు వివరాలను ఈ.ఎం.ఎస్. పోర్టల్ లో నమోదు చేసి సాయంత్రం రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపడతామని అన్నారు.

అదనపు ఈవీఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ లో పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలకు 754 బ్యాలెట్ యూనిట్లు, 46 కంట్రోల్ యూనిట్ లు, 13 వివి ప్యాట్లు, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలకు 770 బ్యాలెట్ యూనిట్లు, 60 కంట్రోల్ యూనిట్ లు, 20 వివి ప్యాట్లు, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 260 పోలింగ్ కేంద్రాలకు 676 బ్యాలెట్ యూనిట్లు, 46 కంట్రోల్ యూనిట్ లు, 13 వివి ప్యాట్ యంత్రాలను కేటాయించడం జరిగిందని అన్నారు.

మొదటి ర్యాండమైజేషన్ సంబంధించి హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్, అదనపు కలెక్టర్ లు అందించారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ్ కుమార్, కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, ఈ.డి.ఎం. కవిత, ఎన్.ఐ.సి., కలెక్టరేట్ సిబ్బంది అజీమ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.







## ధాన్యం కుప్పలను ఢీకొని వ్యక్తి మృతి

**మనోహరాబాద్ 03మే(ప్రజా గొంతుక)**



రోడ్డుపై పోసిన ధాన్యం కుప్పలను మోటార్ సైకిల్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం పోతారం గ్రామ శివారులో గురువారం రాత్రి జరిగింది.మనోహరాబాద్ ఎస్ఐ కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని పోతారం గ్రామానికి చెందిన సుంచు సత్యనారాయణ(45) అనే వ్యక్తి గ్రామశివారులో ఉన్న పొలం నుండి తన మోటారు సైకిల్ పై పాలాట మీదుగా లింగారెడ్డిపల్లి గ్రామానికి వస్తుండగా మార్గ మధ్యలో రాత్రి సుమారు 8 గంటల ప్రాంతంలో బీటీ రోడ్డుపై పోసిన వరి ధాన్యం కుప్పలను ఢీకొని రోడ్డుపై పడిపోవడంతో తలకు రక్తపు గాయము కాగా,అక్కడే ఉన్న వ్యక్తులు సమాచారంతో అతన్ని 108 అంబులెన్సు లో తూప్రాన్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడే చికిత్స పొందుతూ అతను మరణించాడు.మృతుని కొడుకు సురేష్ పిర్యాదు మేరకు రోడ్డుపై వరి ధాన్యం పోసిన పాలాట గ్రామానికి చెందిన బొల్లెబోయిన నర్సిములుపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ కరుణాకర్ రెడ్డి తెలిపారు.ఎవరు కూడా రోడ్డు పైన ధన్యం కుప్పలు పోసి ప్రయాణికులకు ఆటంకాలను సృష్టించవద్దు ఆయన సూచించారు..

## ఇంటింటి ప్రచారం లో బిజెపి నాయకులు





**ప్రజా గొంతుక మే 3 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి**

ములకలపల్లి మండలం లో ఆనందపురం సీతారాంపురం పూసుగూడెం,మాదారం తాళ్లపాయి,రింగిరెడ్డిపల్లి,బుర్గ కోయగుంపు గ్రామాలలో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుపు కోరుతూ,తాండ్ర వినోద్ రావు మేనకోడలు తాండ్ర అనిత ఇంటింటికి తిరిగి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి తెలియజేస్తూ తాండ్ర వినోద్ రావు గుర్తు కమలం పువ్వు అని కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించినారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అనుమల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గూగులోత్ శంకర్ అత్యం సాయి పొన్నూరు భాను తేజ శనగవరపు రాము మరియు మహిళా కార్యకర్తలు బూతు అధ్యక్షులు పాల్గొన్నారు.

## రాజేందర్ రావును బారి మెజార్టీతో గెలిపించాలి

## వంగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి దేవరాజు

**ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి**



ఈ నెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేలిచాల రాజేందర్ రావును బారి మెజార్టీతో గెలిపించాలని వంగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి దేవరాజు కోరారు దేవరాజు శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 10సంవత్సరాలో కరీంనగర్ అభివృద్ధికి ఆమెడ దూరంలో ఉంది తప్ప అభివృద్ధి నోచుకోలేదు అన్నారు 2009 అప్పటి పార్లమెంటు సభ్యుడు ప్రస్తుతం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు చేసిన అభివృద్ధి తప్ప ఏమీ లేదు అన్నారు బోయినపల్లి వినోద్,బండి సంజయ్ లు చేసిన అభివృద్ధికి పొన్నం ప్రభాకర్ అన్న చర్చకు రామని పిలిస్తే తోక ముడుచుకొన్ని జాక్కున్నరు అన్నారు కరీంనగర్ లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడమె లక్ష్యంగా పన్నిచేస్తం అన్ని వంగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి దేవరాజు అన్నారు

# సమ్మర్ క్యాంప్.... ఫుల్ జోష్....






1న మొదలైన ఉచిత వేసవి కరాటే కోచింగ్ క్యాంప్ ప్రతిరోజు ఉదయం 5:30 గంటల నుండి 7 గంటల వరకు మరియు సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు శిక్షణ ఉంటుంది. కాగా ఈ సమ్మర్ క్యాంపు ఈ నెల 30వ తేదీ దాకా నిర్వహించనున్నారు. యొక్క ఉచిత కరాటే కోచింగ్ క్యాంపు లో విద్యార్థులకు కరాటే శిక్షణ ఇవ్వడానికి కోచ్ గా ఎర్రవెల్లి బాబు(కరాటే మాస్టర్) ను నియమించినట్లు డివైఎస్ఓ తెలిపారు. ఈ సందర్భంగా కరాతే మాస్టర్ ఎర్రవెల్లి బాబు మాట్లాడుతూ... విద్యార్థులను, యువతను శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంచేందుకే డివైస్ ఓ జనగామ వారి ఆధ్వర్యంలో ఉచిత వేసవి కరాటే కోచింగ్ క్యాంప్ నిర్వహించింది. ఈ ఉచిత కరాటే క్యాంపులో విద్యార్థులు చిన్నారులు ఎంతో ఇష్టంగా ఉత్సాహంగా హుషారుగా కరాటే నేర్చుకుంటున్నారు అని అన్నారు. నేటి పరిస్థితుల్లో విద్యార్థులకు చదువుతో పాటు కరాటే, క్రీడ వంటివి చాలా ముఖ్యం. యువతను ఇలాంటి వాటిల్లో రాణిస్తే జీవితంలో వారు ఉన్నతంగా ఎదుగుతారని వారు తెలిపారు. ప్రస్తుత సమాజంలో ప్రతిరోజూ దేశంలోని ఏదో ఒక ప్రాంతం లో బాలికలు, ఆడ పిల్లలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో తల్లిదండ్రులు తమ పిల్లలను చదువులకోసం బయటికి పంపించాలంటేనే ఆందోళన చెందుతున్నారు. బాలికలకు చదువు ఒక్కటే సరిపోదని.. వారు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు కరాటే లాంటి సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరం, ఈ వేసవిలో ఇదే మంచి సమయంగా భావించి తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ ఉచిత కరాటే శిక్షణలో చేర్చి శిక్షణ అందించాలని వారు కోరారు.

**- నర్మెట్ట మండలంలో**

**ఉచిత వేసవి కరాటే శిక్షణ శిబిరం**

**-నెల రోజులపాటు ఉచిత కరాటే శిక్షణ**

**- ప్రతిరోజు ఉదయం 5.30 నుండి 7 గంటల వరకు,**

**సాయంత్రం 5:00 నుండి 6:00 గంటల వరకు**

**- ఉత్సాహంగా కరాటే నేర్చుకుంటున్న చిన్నారులు**

**ప్రజా గొంతుక న్యూస్, నర్మెట**

నర్మెట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సమ్మర్ క్యాంప్ జోరుగా.. హుషారుగా.. సాగుతుంది. డివైఎస్ఓ జనగామ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత వేసవి కరాటే శిక్షణ శిబిరం చిన్నారులు, విద్యార్థుల్లో నూతనోత్తేజాన్ని నింపుతున్నది. ఈ నెల

## ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి.మంద అశోక్**

ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ, ఖమ్మం

బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ ఆధ్వర్యంలో

బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామం లో ఉచిత సంచార వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామానికి చెందిన 60 స%శీ%.ల వయస్సు పైబడిన స్త్రీ పురుషులకు, వైద్యాధికారులు డాక్టర్ హరినాథ్ బాబు, డాక్టర్ నరసింహారావు, ఏ ఎన్ యం సింధుప్రియతో కూడిన వైద్య బృందం వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి 80 మంది గ్రామ ప్రజలకు అవసరమైన మందులు ఉచితంగా పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ వైస్ చైర్మన్ ఆర్. రవీందర్ రావు, కార్యదర్శి గుదిమళ్ళ సూర్యప్రకాశ రావు, రాష్ట్ర మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు సాధినేని జనార్ధనరావు, యన్ శ్రీనివాసరావు, జాన్ పుల్లయ్య, నాగుల్ మీరా, రెడ్ క్రాస్ యూత్ వాలంటీర్లు మరియు జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు ఈ సేవా కార్యక్రమములో పాల్గొని తమవంతు పూర్తి నిర్వహణా సహాయ సహకారాలు అందించారు.



## హరీష్ రావుకు ఘనస్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మాజీ మంత్రి తన్నీరుహరీష్ రావు చండూరు రోడ్ షో మీటింగుకు వెళుతున్న సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.హరీష్ రావునుచూడడానికి,కలవడానికి కార్యకర్తలు,అభిమానులు ఉత్సాహంచూపించారు.ఆయన రాకతో బిఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం కలిగిందని, జోష్ పెంచిందని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.

## రఘురామ్ రెడ్డి గెలుపే లక్ష్యం..
## మండుటెండలు సైతం లెక్కచేయకుండా ప్రచార పర్వం

కాంగ్రెస్ గెలుపు కోసం

రఘునంతం పాలెం మండలంలో విస్తృతంగా ప్రచార కార్యక్రమం

రఘురామ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం తుమ్మల యుగంధర్

ప్రజా గొంతుక/తెలంగాణ బ్యూరో





ఖమ్మం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘురామ్ రెడ్డి గెలుపు లక్ష్యంగా ఎన్నికల ప్రచారం. ఈ సందర్భంగా రఘునాథ్ పాలెం మండలలలో గ్రామలల్లో ఉపాధి హామీ కూలీలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, వారితో కలిసి పనులు చేశారు, కాంగ్రెస్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ.. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి రఘురామ్ రెడ్డి ని గెలిపించుకొనీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఆయనకు ప్రజలు నీరాజనం పలికారు. తుమ్మల యుగంధర్ " మాట్లాడుతూ.. హస్తం మన నేస్తం అంటూ 10 ఏండ్లు పరిపాలించిన బీజేపీ, బిఆర్ఎస్ చేసింది ఏమి లేదు దోపిడీ తప్ప, ప్రజాలకు మాయమాటలు చెప్పి పబ్బం గడిపరన్నారు, మళ్ళీ వాళ్ళ మాయమాటలను నమ్మి మోసపోవద్దన్నారు, రాష్ట్రంలో ప్రజా పాలన ఎలా కొనసాగుతుందో దేశంలో కూడా ప్రజా పాలన రావాలంటే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి రఘురామ్ రెడ్డి ని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగీలాల్ చౌవాన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఖమ్మం జిల్లా పాల్గొన్నారు.

## సమాచార హక్కువికాస
## సమితి జిల్లా కార్యదర్శిగా మహ్మద్ ఖలీల్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



సమాచార హక్కు వికాస సమితి యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని.బంగారిగడ్డకు చెందిన మహ్మద్ ఖలీల్ ను జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయనైనది.సమాచార హక్కు చట్టం 2005 పై ప్రజలకు విస్తృ తంగా అవగాహన సదస్సులు నిర్వహించే ఈ సమితిలో సభ్యుడిగా ఉండి క్రియాశీలకంగా,భాధ్యతా యుతంగా పని చేయడానికి సంసిద్ధంగా ఉన్నందున వీరిని పై భాధ్యతలోనియమించనైనది.సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ప్రజలకు సేవ చేయడానికి తగినంత సమయం కేటాయించాలని,సమితి ఆశయాలను ముందుకు తీసు కెళ్లడంలో తనవంతు బాధ్యతను నిర్వహిస్తూ సమితి నియమ నిబంధనలకు లోబడి,కమిటీ నిర్ణయాలు వ్యవస్థాపక అధ్యక్షులు ఆదేశాల ప్రకారం నడుచుకోవాలని, ప్రజలందరి మేలు కోసం కృషి చేయాలని కోరుతూ వీరికి నియామక పత్రం జారీ చేయమైనదని వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీలు నమ్మి మోసపోవద్దు

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్

ప్రజా గొంతుక ప్రతినిధి / మంచిర్యాల్ నియోజకవర్గం



పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లోని మంచిర్యాల్ మున్సిపాలిటీ లొ శుక్రవారం 11వ వార్డులో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, పార్టీ కార్యకర్తలతో కలిసి రానున్న ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కరపత్రాలు పంచుతూ ఇంటింటి ప్రచారం చేసినారు.

అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు అరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కాలయాపన చేస్తూ దేవుళ్ళ మీద ఒట్టు వేసి దొంగ ప్రమాణాలు చేస్తున్నారు, కానీ రేవంత్ రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లేదు అని అన్నారు.

## సంపూర్ణ అవగాహనతో పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి...

- పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

సంపూర్ణ అవగాహనతో పోలింగ్ విధులను అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శుక్రవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగిరిలోని సెంటినరీ కాలనీలో ఉన్న జేఎన్టీయూ కళాశాలలో మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని పోలింగ్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహించేందుకు పిఒ, ఏపీఒ లు, ఓపిఒ లతో పోలింగ్ బృందం ఏర్పాటు చేసామని, పోలింగ్ బృందం, సంబంధిత సెక్టార్ అధికారులతో కలిపి ఒక వాట్సాప్ గ్రూప్ తయారు చేసుకోవాలని, సెక్టార్ అధికారులు పోలింగ్ బృందాలతో సమన్వయంతో పనిచేసి సజావుగా పోలింగ్ జరిగేలా చూడాలని అన్నారు.

మే 13న జరిగే పోలింగ్ ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమీషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని,






పోలింగ్ అధికారులకు అందించిన హ్యాండ్ బుక్ ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రెండు, మూడు సార్లు చదవాలని కలెక్టర్ సూచించారు.

గతంలో అనేకమార్లు పోలింగ్ విధులు నిర్వహించినప్పటికీ ప్రతి ఎన్నిక ప్రత్యేకంగా ఉంటుందని, కొత్త నిబంధనలు వస్తుంటాయని, అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా పోలింగ్ నిర్వహణ పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ రోజు పాటించాల్సిన విధులపై రూపొందించిన వీడియోలు అందిస్తామని, వాటిని పూర్తిగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.

పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ ఏజెంట్లు రాని పక్షంలో 15 నిమిషాలు వేచి చూసి తర్వాత వీడియో రికార్డింగ్ తో మాక్ పోలింగ్ నిర్వహించాలని, మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత వివిప్యాట్ లో స్లిప్పులను తొలగించాలని, మాక్ పోల్ నిర్వహించిన అనంతరం తప్పనిసరిగా సిఆర్సి చేయాలని కలెక్టర్ సూచించారు.

ఎన్నికల కమిషన్ కు సమర్పించాల్సిన నివేదికలను సకాలంలో అందజేయాలని, పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను అందజేయాలని, పోలింగ్ ముగిసే సమయంలో సంబంధిత నిబంధనలను పాటిస్తూ అవసరమైన రిపోర్టులు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను వెంటనే సెక్టార్ అధికారికి సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ వి. హనుమ నాయక్, తహసిల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపులను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి...





- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- చిన్నతనం నుంచే పుస్తక పఠనం అలవర్చుకోవాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి :

సమ్మర్ క్యాంపును విద్యార్థులు సంపూర్ణంగా వినియోగించుకోవాలని, ప్రతి రోజు క్యాంపుకు హాజరై కొత్త విషయాలను నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ను, అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో 3వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ వివరాలు వాలంటీర్లను అడిగి తెలుసు కున్నారు.

అనంతరం అక్కడ ఉన్న పిల్లలతో కలెక్టర్ కాసేపు ముచ్చటించి పిల్లల ఆశయాలను అడిగి తెలుసుకున్నారు. మనం ఏర్పాటు చేసుకున్న ఆశయాన్ని పట్టుదలతో సాధించాలని కలెక్టర్ తెలిపారు

విద్యార్థులు ప్రతిరోజు వారి ఆశయాన్ని డైరీలో రాసుకోవాలని , మన ఆశయ సాధన కోసం ముందుగా మనం మంచి ఆరోగ్యంతో ఉండాలని, ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకొంటూ ఇంటి దగ్గర గంటసేపు చదువు కోవాలని, ప్రతిరోజు చదువుతో పాటు ఒక గంట సమయం తప్పనిసరిగా మనకు నచ్చిన క్రీడలకు కేటాయించాలని సమ్మర్ క్యాంప్ పిల్లలకు కలెక్టర్ సూచించారు.

చిన్నతనం నుంచే పిల్లలు పుస్తక పఠనం అలవర్చుకోవాలని అన్నారు. మనం పెద్ద ఆశయాలను ఏర్పాటు చేసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని, ఇటీవల కాలంలో భారత దేశ శాస్త్రవేత్తలు చంద్రయాన్ -3 శాటిలైట్ ను విజయవంతంగా చంద్రుడి పైకి పంపారని, పిల్లలు వీటిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా , వైద్యులుగా, ఐఏఎస్, ఐపిఎస్, దేశ సేవ చేసే విధంగా గొప్ప స్థానాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెలవుల అనంతరం పున: ప్రారంభించే ముందే అవసరమైన వసతులు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. పాఠశాల అభివృద్ధి పనుల కోసం సకాలంలో నిధులు విడుదల చేస్తామని, అభివృద్ధి పనులు వేగవంతంగా జరగాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.

అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించి ప్రణాళిక ప్రకారం సకాలంలో పాఠశాలలోని బిల్డింగ్ పెయింటింగ్ పనులు, టాయిలెట్స్ పనులు, ఎలక్ట్రికల్ మైనర్ పనులు, డ్రింకింగ్ వాటర్ సదుపాయాలను పూర్తి చేయాలని అన్నారు.

అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ గ్రామ పరిధిలోని గర్భిణీ స్త్రీలు, పిల్లలు, పిల్ల తల్లుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు, వీరికి ప్రతిరోజు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పౌష్టికాహారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. తక్కువ బరువున్న పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రం భవనానికి కూలింగ్ రేకులను, ఎలక్ట్రికల్ పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని తెలిపారు.

గ్రామంలోని మౌలిక వసతులైన త్రాగునీరు, పీ.హెచ్. సెంటర్ నందు డాక్టర్ పని వేళలను, పారిశుద్ధ పనులను వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఎండాకాలం దృష్ట్యా గ్రామస్తులు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి రోజు గ్రామాల వారీగా పంచాయతీ కార్యదర్శులతో అన్ని గ్రామాల మౌళక వసతుల వివరాలు అడిగి తెలుసు

కుంటున్నామని, ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమను గాని, గ్రామ పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా పాఠశాల అకాడమీ అధికారి డాక్టర్ పి.ఎమ్. షేక్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీధర్,సమ్మర్ క్యాం వాలంటీర్లు సుచరిత, వైష్ణవి, రుచిత, సమ్మర్ క్యాంప్ టీమ్ అస్ర ,ఇతర సభ్యులు, అంగన్వాడీ టీచర్ సిహెచ్. శ్రీదేవి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వంశీకృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపించాలి..

- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

పెద్దపల్లి మండలం అప్పన్నపేట, అందుగులపల్లి , రాఘవపూర్, దేవునిపల్లి గ్రామాలల్లో శుక్రవారం ఉదయం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను మరియు గ్రామాల ప్రజలను కోరిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 హామీల్లో అమలు చేస్తున్నాం..

ఎన్నికల కోడ్ అనంతరం మిగతా హామీలను నెరవేరుస్తాం.ఇందిరమ్మ పథకం కింద 5 లక్షల రూపాయలు అందజేస్తాం.

ఇచ్చిన హామీ ప్రకారం ఆగస్టు 15 న రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తాం వర్షాకాలం పంట నుండి రైతులకు 500 రూపాయల బోనస్ అందజేస్తాం పండించిన పంటకు ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోలు చేస్తున్నాం ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీ వంద రోజులు ఉన్న ఉపాధి కూలీ పని దినాలను 200 రోజులు చేస్తాం.రోజువారి కూలీ 400కు పెంచుతాం..అసెంబ్లీ ఎన్నికల్లో నాకు వచ్చిన మెజారిటీ కన్నా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం



వంశీకృష్ణకు ఎక్కువ ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలనీ ఈ సందర్భంగా అన్నారు.

## మే 13వ తేదీన ప్రతి ఓటరు ఖచ్చితంగా ఓటు వినియోగించుకోవాలి

-స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

వనపర్తి జిల్లాలో ని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నందు పనిచేయుచున్న స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు ఓటు హక్కు వినియోగించుకున్నారు.వారు మాట్లాడుతూ మే 13వ తేదీన ప్రతి ఓటరు ఖచ్చితంగా ఓటు వేయాలని ఎస్సైలు పిలుపునిచ్చారు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటరు తన ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలనిసి సి ఎస్ ఎస్ ఐ యుగంధర్ రెడ్డి స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు నరేష్, వెంకటస్వామి పిలుపునిచ్చారు.



## హెరీం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్
# ద్వార ఓటు హక్కు వినియోగించుకోవాలి :: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

**సంక్షేమ భవన్ లో ఫెలిసిటేషన్ కేంద్రం ఏర్పాటు.**

ప్రజా గొంతుక న్యూస్/ ములుగు/ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు మే 3 : పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియో గించుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కోసం ములుగు జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవన్ లో ఫెలిసిటేషన్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు.ఈ నెల 4 తేదీ నుంచి 8వ తేదీ వరకు అర్హులైన ఉద్యోగు లందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కోనున్న ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన విధంగా ఏదేని గుర్తింపుకార్డుతో పాటు ఓటరు స్లిప్పు వెంట తెచ్చుకో వాలని తెలిపారు. ఓటర్లు ఇబ్బంది పడకుండా నీడ కొరకు షామియానాలు, కుర్చీలు, మంచినీరు, ఫ్యాన్లు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటలకు వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి సమయం కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. ములుగు నియోజకవర్గంలో ఫారం 12 డి ద్వారా 85 ఏళ్ల వయసు పైబడ్డ వృద్ధులు, దివ్యాంగులు, ఎస్సెన్షియల్ ఓటర్లు



మొత్తం 78 మంది ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ మంజూరు చేయగా నేడు 44 మంది ఓటర్లు ఇంటి వద్దనే ఉండి తమ ఓటు హక్కు నియోగించుకున్నారన్నారు.

4వ తేదీ మరియు 6 వ తేదీ లలో నిర్వహించనున్న హెూంమ్ ఓటింగ్ ను మిగిలిన 33 మంది వినియోగించు కోవలని ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈ.వి.ఎం.ల భద్రత లో
## భాగంగా స్ట్రాంగ్ రూమ్ల వద్ద పటిష్ట బందోబస్తు...



**- పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ .**
**- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- అదనపు కలెక్టర్ అరుణశ్రీ,**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

లోక్ సభ ఎన్నికలు–2024లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో మే 13న జరుగనున్న పోలింగ్ కార్యక్రమం తరువాత కొరకు స్ట్రాంగ్ రూమ్లలో భద్రపరిచే ఈ.వి.ఎం.ల రక్షణ మరియు ఎన్నికల తరువాత కౌంటింగ్ రోజు కేంద్రం వద్ద పటిష్టమైన మూడు అంచెల భద్రత ఏర్పాట్లు చేసినట్లు రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ ., (ఐజి) పేర్కొనారు. రామగిరి లోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ భద్రతా, కౌంటింగ్ రూమ్స్ ఏర్పాట్లను రామగుండం కమీషనర్ అఫ్ పోలీస్ శ్రీనివాస్, పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ,జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ, గోదావరిఖని ఎ.సి.పి. రమేష్ మంథని సీఐ వెంకటేశ్వర్లు లతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..ఎన్నికల తరువాత కౌంటింగ్ ల సెంటర్ వద్ద భద్ర పరిచే ఈ.వి.ఎం.ల స్ట్రాంగ్ రూమ్ ల భద్రత మరియు కౌంటింగ్ రోజు ల భద్రతలో భాగంగా నియోజక వర్గాల వారిగా బారికేడ్స్ ఏర్పాట్లు , సి.సి. కెమెరాలు ఏర్పాటు, అభ్యర్థులు, ఏజెంట్స్ ప్రవేశ మార్గాలు, పార్కింగ్ స్థలాల ఏర్పాటు మరియు బందోబస్తు కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని సిపి తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు కౌంటింగ్ రోజున ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు జరుగకుండా మూడు అంచెల భద్రత బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ హాల్లు, కౌంటర్లు, విద్యుత్, ఇంటర్నెట్, త్రాగునీరు,ఫైర్ సెక్యూరిటీ ఏర్పాటు, ఇతరత్రా పూర్తి సదుపాయాలు గురించి చర్చించడం జరిగిందని సిపి తెలిపారు.

## ఉపాధి కూలీల వద్దకు
## వెళ్లి ప్రచారం నిర్వహించిన బిజెపి నాయకులు



**మనోహరాబాద్ మే03(ప్రజా గొంతుక)**

దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనుడు దేశ ప్రధాని నరేంద్ర మోడీ అని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కమ్మరి నరేందర్ చారి అన్నారు.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పనులు చేసే ప్రాంతంలో శుక్రవారం భారతీయ జనత పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ ఉపాధి పనులు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం ముందు ఉంటుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు రోజుకు మంచి వేతనం ఇస్తుందని,అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అలాగే ఇతర కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు.భారతీయ జనతాపార్టీ మెదక్ పార్లమెంట్ నియోజిక వర్గం అభ్యర్థి రఘునందన్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కొత్తూరి మల్లేష్,సీనియర్ నాయకులు ఇంద్రకరణ్ వేణుగోపాల్ రెడ్డి,బూత్ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్,కరాట మల్లేష్,బొల్లెబోయిన శ్రీనివాస్ యాదవ్,కుమ్మరి కృష్ణ,నాగరాజు,పల్నాటి శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## హస్తం తోనే దేశంలో మార్పు సాధ్యం
## - రాష్ట్ర మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు

**ఇండియా కూటమి అభ్యర్థి బలరాం**
**నాయక్ గారిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం – సీపీఐ పార్టీ**

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.



ములుగు మే 3 : జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్ లో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మానుకోట పార్లమెంట్ ఇండియా కూటమి అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ గెలుపుకై పార్లమెంటరీ నియోజకవర్గ, సీపీఐ ప్రజా పిలుపు సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో మానుకోట కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే సీపీఐ జాతీయ నాయకులు కూనంనేని సాంబశివ రావు ,మానుకోట పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ , మానుకోట శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్, చంద్ రెడ్డి , టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి ,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ తక్కలపల్లి శ్రీనివాస్ రావు ,సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారథి,జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ సారథి,మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య , డోర్నకల్ నియోజకవర్గం పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ జూలకంటీ సీతారాం రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ తో దేహం దృఢంగా మారుతుంది..



**- మాజీ ఎమ్మెల్యే ట్రీనిటి విద్య సంస్థల ఫౌండర్ దాసరి మనోహర్ రెడ్డి**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపల్లి ప్రగతి నగర్ ట్రీనిటి ప్రైమరీ స్కూల్ ఆవరణలో విద్యార్థులకు కొరకు నూతనంగా ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే , ట్రీనిటి విద్య సంస్థల ఫౌండర్ దాసరి మనోహర్ రెడ్డిపెద్దపల్లిలో మొట్ట మొదటి సారిగా స్విమ్మింగ్ పూల్ ట్రినిటీ పాఠశాలలో ప్రారంభించామని, ఎండ కాలంలో స్విమ్మింగ్ పూల్ ఎంతో ఉపయోగపడుతుందని అలాగే పిల్లలకు చదువుతో పాటు స్విమ్మింగ్ కూడా ఉండాలని స్విమ్మింగ్ తో దేహం దృఢంగా మారుతుందని, పిల్లలు ఒంటరిగా వెళ్లినప్పుడు అనుకోకుండా నీళ్లలో పడితే వారి ఆత్మ రక్షణ కోసం పని చేస్తుందన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి జన జాతర సభను విజయవంతం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) మే 3/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ రేపు కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరుగు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ ఏర్పాటును పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఖమ్మం జిల్లా డిసిసి అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ తదితరులు.లి

రేపు ఉదయం 10 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్తగూడెం చేరుకుంటారని కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు, కార్యకర్తలు వేలాదిగా పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొను బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు.

మంత్రి తుమ్మల మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రైతులకు త్వరలోనే రైతుబంధు, పంట నష్టం, సాగునీటిని కూడా అందేలా చర్యలు చేపడతామన్నారు.

గత ప్రభుత్వంలో వేల కోట్లు ఖర్చు చేసి నిరుపయోగంగా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి నీరునంత వృధా చేసిన ఘనత..

ఒకపక్క రాష్ట్ర ఆర్థిక నష్టాన్ని సవరించుకుంటూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తున్న ప్రభుత్వం మాది..

బిజెపి టిఆర్ఎస్ రెండు పార్టీల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నాలుగు నెలలో ప్రభుత్వం కూలిపోతుందంటూ వారి మధ్య కుదిరిన లోపాయ కారి ఒప్పందం ప్రకారం మాట్లాడుతున్నరు..

రాష్ట్ర విభజన హామీల నెరవేర్చుకోవాలంటే జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో



తెలంగాణ రాష్ట్రం నుంచి అత్యధిక పార్లమెంటు స్థానాలను గెలుచుకోవాలని ఆ విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు..ఆంధ్రలో కలిపిన 5 మండలాలను తిరిగి తెలంగాణ రాష్ట్రంలో కలిపి భద్రాచలం పట్టణాన్ని సుందరీకరించాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడాలి....ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ కొత్తగూడెం శాసనసభ్యులు కోణంనేని సాంబశివరావు తూలూరి బ్రహ్మయ్య విజయబాబు బిక్కసాని నాగేశ్వరరావు టీపీసీసీ నాగ సీతారాములు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు .

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జాగ్రత్తగానిర్వహించాలి.



**-జిల్లాకలెక్టర్ ఎం సంతోష్**

ప్రజా గొంతుక న్యూస్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్, గద్వాల్ జిల్లా.

పోస్టల్,బ్యాలెట్,ఓటింగ్నుజాగ్రత్తగానిర్వహించాలనిజిల్లాఎన్నికలఅధికారి,జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్,ప్రెసైడింగ్,అసిస్టెంట్,ప్రెసైడింగ్అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనిసమావేశ మందిరంలోగద్వాల సెగ్మెంట్, డి పి ఆర్ ఓ కార్యాలయంలోఆలంపూర్,సెగ్మెంట్,కుసంబంధించి ఏర్పాటు చేసిన ఓటరుఫెసిలిటేషన్,కేంద్రాలనుఆయపరిశీలించారు.అసెంబ్లీసెగ్మెంట్,లపోస్టల్బ్యాలెట్,పోలింగ్, రిజిస్ట్రేషన్,ఓటర్స్,రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను, ఓటింగ్ సరళినిఆయనపరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం నుండి మే 08.2024వరకునిర్వహించు పోస్టల్ బ్యాలెట్ఓటు హక్కునుఉద్యోగులందరూసద్వినియోగంచేసుకోవాలనికలెక్టర్అన్నారు

అనంతరం ఓటింగ్, సరళినీ కలెక్టర్ సంతోష్ పరిశీలించారు. ఓటింగ్ ప్రక్రియసజవుగా,సాఫీగా జరిగేలాజాగ్రత్తగానిర్వహించాలనిఆదేశించారుఈ కార్యక్రమంలో జిల్లా అదనపుకలెక్టర్లుఅపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డిఓ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ ఎన్నారై వేమూరి అజయ్ ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గంలో భారీ ఎన్నికల ర్యాలీ,



ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం

**గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లా మీద అభిమానంతో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించి కొనిజర్ల, వైరా మండలాల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకై భారీ సంఖ్యలో అత్యధిక జన సముద్రంతో ర్యాలీ నిర్వహించినట్లు వారు హైదరాబాద్ నుండి ఒక ప్రకటనలో తెలిపినారు వారి అజయ్ యువసేన అజయ్ అభిమానులు అందరు కూడా త్వరలో సమావేశం నిర్వహించి ర్యాలీ నిర్వహించనున్నట్లు వారు తెలిపినారు, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే తన లక్ష్యంగా ఈ ఎన్నికల ఎన్నికల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపినారు ఖమ్మం పార్లమెంటు పరిధిలో రఘురాం రెడ్,కాంగ్రెస్ ని గెలిపించడమే లక్ష్యంగా తన యువసేన పనిచేస్తుందని కూడా వారు తెలిపారు.**

## ఈ ఏడాది మాత్రం ఏప్రిల్ తొలి వారం నుంచే ఉగ్రరూపం ప్రదర్శిస్తున్న సూరీడు..




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

మండుతున్న ఎండలు.. వందేళ్ల రికార్డుబ్రేక్. ఆసియా మొత్తం భగభగలాడుతోంది..

దేశవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో తీవ్ర వడగాల్పులతో ప్రజలు మృత్యువాత పడుతున్నారు. పలు ప్రాంతాల్లో భానుడు చంద్ర నిప్పులు కురిపిస్తూ రికార్డులు తిరగరాస్తున్నాడు. 1921 తర్వాత అంటే 103 ఏళ్ల తర్వాత ఏప్రిల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటి నమోదయ్యాయి. ఈ మధ్యకాలంలో ఎన్నడూ ఏప్రిల్ నెలలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాలేదు. ఈ ఏడాది మాత్రం ఏప్రిల్ తొలి వారం నుంచే ఉగ్రరూపం ప్రదర్శిస్తున్న సూరీడు..రోజురోజుకు మరింతగా మండిపోతున్నాడు. ఫలితంగా 45 డిగ్రీల ఉష్ణోగ్రత సర్వసాధారంగా మారిపోయింది. అంతేకాదు, వచ్చే ఐదు రోజుల్లో దేశంలోని పలు ప్రాంతాల్లో వాతావరణం మరింత వేడెక్కుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసింది. తూర్పు, దక్షిణ భారతదేశంలో అధిక తీవ్రతతో వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. మే నెలలోనూ భానుడి ప్రతాపం కొనసాగుతుందని తెలిపింది.

అధిక ఉష్ణోగ్రతల వల్ల పంట నష్టం,వ్యాధులు వ్యాప్తి చెందడం,భూగర్భ జలాలు క్షీణించడం జరుగుతుంది. గ్లోబల్ వార్మింగ్ అనేది మన పిల్లల తరానికి మనం అందించబోతున్న గొప్ప ప్రతిఫలం. ?ఆసియా మొత్తం భగభగలాడుతోంది.

## 8. వ వార్డులో ఇంటిటి ప్రచారం
## చేపట్టిన బిజెపి పట్టణ కార్యదర్శి కడమంచి శివ

ప్రజా గొంతుక :



వనపర్తి జిల్లావనపర్తి పట్టణంలో 8. వవార్డులో రెండవ రోజు నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటే భరత్ ప్రసాద్ గెలుపే లక్ష్యంగా 166 బూత్ నెంబర్ లో ప్రచారం చేయడం జరిగింది పట్టణ కార్యదర్శి కడమంచి శివ మాట్లాడుతూ భారతదేశంలో నరేంద్ర మోడీ అభివృద్ధి లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు భారతదేశంలో రామ మందిరం కట్టి భారతదేశానికి దీక్షితి కార్యకర్తగా పనిచేస్తున్న నరేంద్ర మోడీ గొప్ప నాయకుడని తెలంగాణ రాష్ట్రంలో 17 బిజెపి ఎంపీ సీట్లు భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కడమంచి శివ కొండపల్లి రోజు కడమంచి రమేష్ కడమంచి విష్ణు వాడు కార్యకర్తలు పాల్గొన్నారు